ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
మంగళవారం 06, ఆగస్టు 2024 16 పేజీలు



## అన్నిరంగాల విస్తరణతోనే మధిర సమగ్రాభివృద్ధి

ఇండస్ట్రియల్‌పార్క్‌కు భూమిపూజలో డిప్యూటీసీఎం భట్టివిక్రమార్క

2వ పేజీలో...

# సమస్యల సుడిగుండంలో జర్నలిస్టులు



16వ పేజీలో...

ఇండ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపు

అమాత్యులు ఆలకిం చేనా...

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త: నేతల్లో సమన్వయ లోపం... కనిపించని పారదర్శకత... జర్నలిస్టులకు ఎప్పటికప్పుడు సరైన రీతిలో సమాచారం ఇవ్వకపోవడం... అన్ని కలిసి జిల్లాలోని జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు దశాబ్దాలుగా వివిధ పత్రికలు, టీవి ఛానెళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టుల అనేక ఆందోళనల ఫలితంగా ఎట్టకేలకు గత ప్రభుత్వం మే 26,2023 జివో నెంబర్ 147 ప్రకారం 23 ఎకరాల 2గుంటల భూమిని ఖమ్మంలో కేటాయిస్తూ జీవో జారీ చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 17 ఎకరాల భూమిని కేటాయిస్తూ క్యాబినేట్ ఆమోదంతో మరో జీవో జారీ చేశారు.



8వ పేజీలో...

## రోడ్లు, డ్రైన్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

పారిశుద్ధ్యంపై అందరూ సమిష్టిగా పని చేయాలి

అధికారులు, కార్పొరేటర్లు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలి

కౌన్సిల్ సమావేశంలో మంత్రి తుమ్మల



2 లో..

## ముగిసిన కేటీపీఎస్ పాత ప్లాంట్ అధ్యాయం

కూలింగ్ టవర్ల కూల్చివేతతో ప్రక్రియ పూర్తి

ఎందరికో ఉపాధి,జీవనోపాధిని ఇచ్చిన ప్లాంట్ ఇక లేదు

విజయవంతంగా కూలింగ్ టవర్ల కూల్చివేత ప్రక్రియ



2వ పేజీలో...

## కొంచెం ఆసక్తి.. కొంచెం నిరాసక్తి

సర్పంచ్ పదవులపై మోజు కొందరికి తగ్గిందా...!

పదవులు పోయినా, కొందరిని వదలని అప్పులు

20నెలలుగా రాని స్టేట్ ఫైనాన్స్‌నిధులు

సర్పంచులు లేక వెనక్కి వెళ్లిన కేంద్ర నిధులు









# కొంచెం ఆసక్తి.. కొంచెం నిరాసక్తి

**సర్పంచ్ పదవులపై మోజు కొందరికి తగ్గిందా...!**

**పదువులు పోయినా, కొందరిని వదలని అప్పులు**

**20నెలలుగా రాని స్టేట్ ఫైనాన్స్‌నిధులు**

**సర్పంచులు లేక వెనక్కి వెళ్లిన కేంద్ర నిధులు**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఆగస్టు నెలలోనే నోటిఫికేషన్ వస్తుందని కొందరు అంటే, కులగణన తర్వాత ఎన్నికలు జరుగుతాయని మరి కొందరు అంటున్నారు. మొత్తం మీద త్వరలోనే గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి మొదలు కాబోతుంది. అయితే ఇది వరకు సర్పంచులుగా పనిచేసిన వారిలో చాలా మంది ఈ సారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదని చర్చ జరుగుతుంది. కారణాలు ఏమిటని పరిశీలిస్తే, మొన్నటి వరకు సర్పంచ్లుగా పనిచేసిన అనేక మంది ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రావాల్సిన గ్రాంట్లు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రాకపోవడంతో సొంత డబ్బులతో కూడా అనేక మంది పనులు చేయించారు. అప్పుల పాలయ్యారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దే అనేక ఆకర్షణీయమైన కార్యక్రమాలతో సర్పంచులను బాగా మోటివేట్ చేసింది. కేసీఆర్ రెండవసారి అధికారంలోకి వచ్చాక మూడు సంవత్సరాల నాలుగు నెలలు మాత్రమే రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు సజావుగా పంచాయతీలకు అందాయి. దాంతో సర్పంచులంతా నిధులు ఇదే విధంగా వస్తాయనే నమ్మకంతో అనేక మంది అభివృద్ధిలో తామే పేరు తెచ్చుకోవాలని, ఎవరికి వారే పోటీపడి పనులు చేయించారు. కానీ స్టేట్ ఫైనాన్స్ నిధులు హఠాత్తుగా ఆగిపోయాయి. ఈ నెలలో వస్తాయి, ఆ నెలలో వస్తాయని ఎదురుచూసిన సర్పంచులు దాదాపు 20నెలల పాటు నిధులు ఆగిపోవడంతో దిక్కుతోచని స్థితి లో పడిపోయారు. ప్రభుత్వం మొదట్లో ఇచ్చిన ఊపుతో నిధులు పుష్కలంగా వస్తున్న తరు ణంలో ఊరుకోక ట్రాక్టర్ కొన్నారు. ఆ ట్రాక్టర్ నిర్వహణ చాలా పంచాయతీలకు భారంగా మారి ంది. మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు కూడా సెం ట్రల్ ఫైనాన్స్ నిధులతో ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది. నానా అవస్థలు పడి అనేక పంచా యితీల్లో సర్పంచులు ఎన్నికల్లో తాము ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి అప్పులు చేయక తప్పలేదు. అనేక మంది సర్పంచ్‌గా తమ పదవి కాలం అయిపోయిన ప్పటి కి, తాము చేసిన అప్పులు మాత్రం తీరక ఇప్ప టికీ ఇబ్బందులు పడేవారు ఉన్నారు. ట్రాక్టర్లు కొన్నవారికి బ్యాంకుల్లో చెల్లించాల్సిన కిస్తులు అనేక నెలలుగా పెండింగ్ పడినవి కూడా ఉన్నాయి.

**....సర్పంచులు లేక వెనక్కి వెళ్లిన కేంద్ర నిధులు**

కేసీఆర్ ప్రభుత్వంలో స్టేట్ ఫైనాన్స్ నిధులు రాక గ్రామ పంచాయితీలో సర్పంచులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా స్టేట్ ఫైనాన్స్ నిధులు పంచాయితీలకు రాలేదు. మల్టీ పర్పస్ పంచాయితీ వర్కర్ల జీతాలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఆగిపోగా, ఇటీవల ఆందోళనలు చేస్తే వారికి ప్రభుత్వం జీతాలు విడుదల చేసింది. ఇదిలా ఉంటే సర్పంచుల పదవికాలం అయిపోయి ప్రత్యేక అధికారుల పాలన రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. అయితే కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు 1600 కోట్లు పంచాయితీల్లో పాలకవర్గాలు లేకుండా ప్రత్యే అధికారులతో నడుపుతున్నందున వెనక్కి వెళ్లినట్లు సమాచారం. అంటే 20నెలల నుంచి స్టేట్ ఫైనాన్స్ నిధులు ఆగిపోవడంతో పాటు కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధులు 1600 కోట్లు వెనక్కి వెళ్లడంతో గ్రామ పంచాయితీల్లో అభివృద్ధి ఒకరకంగా పడకేసిందని చెప్పవచ్చు. ఇటువంటి పరిస్థితుల్లో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నందున గత అనుభవాలు ఇబ్బంది పెట్టిన అనేక మంది మాజీ సర్పంచులు ఈసారి ఎన్నికల్లో పోటి చేసేందుకు అంతగా ఆసక్తి చూపడం లేదని కొందరు అంటున్నారు.

**– అవార్డులు వచ్చాయి అప్పులు మిగిలాయి**

ఇదిలా ఉంటే కేసీఆర్ హయంలో ప్రభుత్వం చేసిన మోటివేషన్‌తో అనేక గ్రామ పంచాయతీల సర్పంచులు తమ శక్తి కొలది అప్పులు చేసి పంచాయతీలను సుందరంగా తీర్చిదిద్దడంతో కేంద్ర స్థాయిలో నిర్వహించిన స్వచ్ఛభారత్‌లో సహా అనేక పోటీల్లో అత్యధిక కేంద్ర అవార్డులు తెలంగాణ పంచాయితీలకు, నగర పాలిక సంస్థలకు వచ్చాయి. కానీ ఆవార్డులు పొందిన అనేక పంచాయితీ సర్పంచులు అప్పులు పాలయామనే బాధను దిగమింగుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాదన అబద్ధం కాదు... సరే గత అనుభవాలు ఎలా ఉన్నా, సర్పంచ్ పదవినేది గ్రామీణ ప్రాంతాల్లోని రాజకీయ నాయకులకు అదో ముఖ్యమంత్రి పదవితో సమానం. అందుకే ఎన్ని కష్టాలు వచ్చినా, నష్టాలు వచ్చినా పంచాయితీ ఎన్నికలు వస్తున్నాయి అంటే పోటీలో దిగటానికి పోటీ పడుతూనే ఉంటారు. అయితే మొన్నటి పాలనలో కోలుకోలేని దెబ్బలు తిన్న వారు మాత్రం పోటీకి దూరంగా ఉండాలని అనుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. మొత్తం మీద గ్రామాల్లో త్వరలో స్థానిక ఎన్నికల సందడి మొదలు కావడం ఖాయం.



# ముగిసిన కేటీపీఎస్ పాతప్లాంట్ అధ్యాయం

**పాల్వంచ, ఆగస్టు 5 – ప్రభాతవార్త:**

'కేటీపీఎస్.. అంటే చాలు ఎవరైనా సరే టక్కున కొత్తగూడెం, పాల్వంచ అని చెప్పక తప్పదు... రాష్ట్ర వ్యాప్తంగా కేటీపీఎస్‌కు ఉన్న క్రేజ్ అది... అయితే ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే అక్కడ ఏదైనా ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలి... అప్పుడే ఆ ప్రాంతంలో వర్తక, వాణిజ్య, వ్యాపారాలు కూడా పెరిగి మరింత అభివృద్ధి చెందుతుంది... పాల్వంచ పట్టణాభివృద్ధి జరిగిందంటే అది కేవలం కేటీపీఎస్ ద్వారానే... ఈ పరిశ్రమను ఏర్పాటు చేయడం ద్వారా ఎందరికో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించింది... తొలినాళ్లల్లో పవర్‌ప్లాంట్ అంటే అందరిలో ఒక క్రేజ్ ఉండేది... కేటీపీఎస్ ప్రారంభించగానే పాల్వంచ పట్టణంలో జనాభా సంఖ్య కూడా పెరిగింది. రియల్ ఎస్టేట్ రంగానికి రెక్కలొచ్చాయి. జనాభా పెరగడంతో మున్సిపాలిటీగా అవతరించింది... రాష్ట్రానికి తొలినాళ్లల్లో విద్యుత్ వెలుగులు అందించిన కేటీపీఎస్ ఓఅండ్ ఎం పాత ప్లాంట్ అధ్యాయం ముగిసింది. కూలింగ్ టవర్ల కూల్చివేతతో సోమవారం నుంచి ఇక ఆ ప్లాంట్ కనుమరుగైంది.

కేటీపీఎస్ కూలింగ్ టవర్ కూల్చివేత దేశ చరిత్రలోనే ఒకేసారి 8 భారీ కూలింగ్ టవర్లను కూల్చివేసే ప్రక్రియకు ముంబై హెచ్ఆర్ కంపెనీ శ్రీకారం చుట్టింది. ఇంప్లోజన్ పద్ధతిలో కూలింగ్ టవర్లను నేలమట్టం చేశారు. కేటీపీఎస్ కర్మాగారంలో గత ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుత్ వెలుగులు అందించిన కేటీపీఎస్ ఓఅండ్ఎం కర్మాగారం కా లం చెల్లడంతో నేటితో కూలింగ్ టవర్ల కూల్చివేతతో పూర్తిగా కను మరుగైంది. 60 ఏళ్ల నిరంతరం విద్యుత్ ఉత్పత్తిలో వెలుగులు నింపిన కేటీపీఎస్ పాత పాలనంట్ 8 యూనిట్ల కాల పరిమితి ముగియడంతో టీఎస్ జెన్కో యాజమాన్యం వాటిని నేలమట్టం చేసి తుక్కుఉ తరలించే కాంట్రాక్టు టెండర్ ద్వారా ముంబాయికి చెందిన హెచ్ఆర్ కమర్షియల్స్ అనే సంస్థ రూ.485 కోట్లకు చేజిక్కించుకుంది. యూనిట్లలోని బాయిలర్, టర్బైన్, ఈఎస్పీలు లాంటి పరికరాలను నేలమట్టం చేసి తుక్కును తరలించగా మిగి లిన 8 ఎత్తైన కూలింగ్ టవర్లను నేలమట్టం చేసే ప్రక్రియ మొదలైంది. 140 మీటర్ల ఎత్తైన కూలింగ్ టవర్లను ఇంప్లోజన్ టెక్నాలజీ ద్వారా సుమారు రెండు వేల కేజీల ఎక్స్‌ప్లోజీవ్స్‌ను ఉపయోగించి ఈ టవర్లను కూల్చివేశారు.

# అన్నిరంగాల విస్తరణతోనే మధిర సమగ్రాభివృద్ధి

**-పారిశ్రామికరంగ బలోపేతం లక్ష్యంగా అడుగులు**

**-ఔత్సాహిక వర్గాలకు నిరుద్యోగులకు ప్రాధాన్యత**

**-రూ.44కోట్లతో మౌళికసదుపాయాల కల్పన**

**-ఎస్సీ,ఎస్టీ,బిసి,మహిళలకు భూకేటాయింపుల్లో అవకాశం**

**- ఏడాదికి రూ.20వేలకోట్ల మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు**

**-ఇండస్ట్రీయల్‌పార్క్‌కు భూమిపూజలో డిప్యూటీసిఎం భట్టివిక్రమార్క**

**మధిర,ఆగస్టు5ప్రభాతవార్త**

వ్యవసాయాధారిత ప్రాంతంగా ఉన్న మధిర నియోజకవర్గంలో వ్యవసాయంతో పాటు పారిశ్రామికీకరణ,సేవారంగాల విస్తరణతో ఆప్రాంతాన్ని సమగ్రాభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మధిర శాసనసభ్యులు, డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర మండల పరిధిలోని యండపలి ్లరెవెన్యూలో సుమారు 84ఎకరాలలో ఏర్పాటుకానున్న ఎంఎస్ఎంఇ ఇండస్ట్రియల్‌పార్క్ కు గాను భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా మధిర నియోజకవర్గ ప్రజల కల సాకారం కానున్నదన్నారు. మధిర ప్రాంతం పూర్తిగా వ్యవసాయాధారిత ప్రాంతంగా ఉన్నదని, ఇది తప్ప ప్రత్యామ్నాయ ఆదాయమార్గాలు లేవన్నారు. ఈప్రాంతంలోని రైతులు,కూలీలు, ఇతర వర్గాలకు చెందిన వారి పిల్లలు ఉన్నతవిద్యాభాసం చేసినా ఉపాధి అవకాశాల కోసం వేచిచూడాల్సి న పరిస్థితి ఉన్నదన్నారు. ప్రస్తుతం ఏర్పాటుచేయనున్న ఇండస్ట్రియల్‌పార్క్‌తో స్వశక్తితో పరిశ్రమలను నెలకొల్పేందుకు ఆలోచన లక్ష్యంతో ఉన్న వారికి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. 84ఎకరాలలో ఏర్పాటుకానున్న పార్క్‌లో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు 33శాతం,బిసిలు,మహిళలకు భూకేటాయింపులో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే 500,1000,1500చ.గ.లుగా విభజించి కేటాయింపులు సరసమైన ధరలకు కేటాయించడం జరుగుతుందన్నారు. రూ.44కోట్లను అన్నిరకాలుగా ఈప్రాంతం అభివృద్ధి చేసేందుకు మౌళికసదుపాయాల కల్పనకు కేటాయించడం జరిగిందన్నారు. ఔత్సాహికులకు అన్నిరకాల ప్రోత్సాహకాలను అందించం జరుగుతుందని, ప్రభుత్వం ద్వారా బ్యాంకుల నుండి రుణాలను అందించేందుకు కూడా తోడ్పాటు ఉంటుందన్నారు. ప్రధానంగా వ్యవసాయాధారిత చిన్న,మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ఎక్కువ అవకాశం ఉందన్నారు. మధిర ప్రాంతం తెలంగాణ-ఆంధ్రరాష్ట్రాల సరిహద్దులో ఉన్నందున ప్రస్తుతం కొనసాగుతున్న రహదారుల విస్తరణతో పాటు కొత్తగా గ్రీన్‌ఫీల్డ్‌హైవే నిర్మాణంలతో అనుసంధానం ఉండనున్న నేపథ్యంలో మార్కెటింగ్ అవకాశాలు కూడా ఎక్కువగా ఉండనున్నాయన్న ఆశాభావం వ్యక్తంచేసారు. ఎక్కువ ఆదాయం వచ్చే రంగాలను ఎంచుకోవడం, అందిపు చ్చుకోవాలన్న ఆలోచనతో ఈపార్క్‌ను ఏర్పాటుచేయడం జరుగు తున్నదన్నారు. చదువు,వ్యాపార, వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగాల విస్తరణతో ఈప్రాంతాన్ని సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిది ద్దేందుకు లక్ష్యంతో అడుగులేయడం జరుగుతుందని భట్టివిక్రమార్క తెలిపారు.

**మహిళాసంఘాల అభివృద్ధికి కృషి :**

స్వయంసహాయక సంఘాలకు ప్రతిఏడాది రూ.20వేల కోట్లను వడ్డీలేని రుణాలుగా ఐదేళ్ళలో లక్షకోట్లను మంజూరుచేసి వారి ఆర్థిక స్వావలంభనకు కృషిచేయడం జరుగుతుందని భట్టివిక్రమార్క తెలిపారు. ఈకార్యక్రమానికి మధిరలోనే పునాదిపడిందని అన్న ఆయన ఈడబ్బులు ఎక్కడ పెట్టుబడిపెట్టాలన్న ఆలోచన వారికి ఉండదని,అందుకే ప్రభుత్వమే పరిశ్రమలు,వ్యాపారానికి సంబందించిన రిపోర్టులను,బ్యాంకు రుణాలను,మార్కెటింగ్ వసతులను కల్పించి పారిశ్రామికరంగంలో వారిని ప్రోత్సహించడంజరుగుతుందన్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ప్రాంతంలో ప్రత్యేకంగా ఒక అధికారిని ఏర్పాటుచేయడం జరుగుతుందని, పరిశ్రమలను స్థాపించేందుకు వచ్చేవారి నుండి దరకాస్తులను తీసుకోవడంతో పాటు వారికి మార్గదర్శకాలను వివరించడం జరుగుతుందన్నారు. ఈప్రాంతాలకు చెందిన వర్తకవ్యాపార వర్గాలు,ఔత్సాహికులు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని భట్టివిక్రమార్క కోరారు. ఈకార్యక్రమంలో టిజిఐఐసి ఛైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి, కార్పోరేషన్‌ఛైర్మన్‌లు రాయల నాగేశ్వరరావు, నాయుడుసత్యం, జిల్లాపరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, డిసిసిబిఛైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పోలీస్‌కమీషనర్. ఐఐసిఎండి కళ్యాణ్‌చక్రవర్తి,డిజిఎం వినోద్‌కుమార్,జిఎం అజయ్‌కుమార్,ఎంపిపి మెండెంలలిత తదితరులున్నారు.

# విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై కళాశాలలో ఏపీవో విచారణ

**-ఇంగ్లీష్ మీడియం బోధిన అర్ధంకాకనే క్షణికావేశంలో చేసుకుందని నిర్ధారణ**

**-విద్యార్థినికి కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి కళాశాలలో చేరాలని సూచన**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

జూలై 31వ తేదీన భద్రాచలంలో గిరిజన గురుకులంలో బైపీసీ గ్రూప్ మొదటి సంవత్సరం చదువుతున్న ఆశ్రిత అనే విద్యార్థిని తనను తాను గాయపరుచుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటనపై ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదేశాల మేరకు ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్ విచారణ చేపట్టారు. సోమవారం ఉదయం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలకు చేరుకున్న ఏపీవో ముందుగా సీఈవో కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర ఉద్యోగుల అటెండెన్స్, రిజిష్టర్‌లను పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్, స్టాఫ్‌తో ముందుగా ప్రత్యేక సమావేశం అయ్యారు. కళాశాల నిర్వహణకు సంబంధించిన అనేకవరాలను ప్రిన్సిపల్‌ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సీవోఈ, ఆర్ట్స్, ఒకేషనల్ విద్యార్థినిలతో ప్రత్యేక సమావేశమై వారి వద్ద నుంచి తదుపరి సీవోఈ, ఆర్ట్స్ ఒకేషనల్ విద్యార్థినిలతో సమావేశం అయ్యి వారి వద్ద నుంచి అనేక విషయాలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి గురుకుల పాఠశాలకు చేరుకుని అక్కడ సైతం విచారణ జరిపారు. రికార్డులను తనిఖీ చేశారు. యూఆర్‌జేసీ విద్యార్థినిలతో ప్రత్యేక సమావేశ చర్చించి పలు విషయాలను సేకరించారు. విద్యార్థినిలకు సంబంధించిన పలు రకాల కమిటీలతో మాట్లాడారు.



అనంతరం ఏపీవో మాట్లాడుతూ .. ఆశ్రిత అనే విద్యార్థిని తన స్వగ్రామమైన దుమ్ముగూడెం మండలం మారేడుబాక గ్రామంకు వెళ్ళి తల్లి సమక్షంలో ఆ విద్యార్థినికి కౌన్సిలింగ్ ద్వారా నచ్చచెప్పడం జరిగిందని, జరిగిన సంఘటన గురించి పూర్తి వివరాలను తెలుసుకోవడం జరిగిందని, బాలిక కేవలం మానసికంగా తనలో తాను ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన అర్థం కాక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని అన్నారు. ఆమెకు పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ ఇచ్చి మరలా కాలేజీలో చేరడానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. భద్రాచలం గిరిజన పాఠశాల, కళాశాల విద్యార్థినిల విద్యాప్రగతికి స్టాఫ్ అందరూ కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. సమయపాలన పాటించాలని, ఏ విషయం ఉన్నా సంబంధిత ప్రిన్సిపల్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, కళాశాల, పాఠశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల్ని బొక్కలో వేయండి- గంజాయి విక్రయాలపై నిఘాపెట్టండి

- తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించేవారిపై దృష్టి- ఆక్రమణలకు పాల్పడే ఎంతటి వారైనా చర్యలు- పోలీస్ కమీషనర్‌కు పొంగులేటి ఆదేశాలు

క్రైమ్ ఖమ్మం, ఆగస్టు 05, :

రైతుల భూములను ఆక్రమించుకొంటూ వారి ఆత్మహత్యలకు కారణమవుతున్న కబ్జాదారులను గుర్తించి బొక్కలో వేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌ను ఆదేశించారు. ప్రధానంగా తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించేవారిపై దృష్టి పెట్టాలని ఆక్రమణలకు పాల్పడే ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో కొంతమంది ప్రముఖులు ప్రభుత్వ భూములను సైతం ఆక్రమించిన వారిని సైతం గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా అమాయకులను ఆసరా చేసుకొని ఎంతోమంది



పేదల భూముల్ని కొల్లగొట్టటం వల్ల చాలా కుటుంబాలు నష్టపోయారని అలాంటి వాటిని వెలికితీసి వాస్తవాలను ప్రజల ముందుంచాలని హితవు పలికారు. శాంతి భద్రతలకు సంబందించి ఎవరైనా భూముల దురాక్రమణలలో అతిగా ప్రవర్తిస్తే ఉపేక్షించవద్దని అలాంటి వాటిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో గంజాయి విక్రయాల మీద దృష్టి సారించి ఉక్కుపాదం మోపాలన్నారు. యువత గంజాయి మత్తుబారిన పడి పెడదోవ పడుతున్నారని వీటి ములాలను గుర్తించి అంతమొందిచటానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీస్ విధానం ఖచ్చితంగా అమలు కావడానికి చొరవ తీసుకోవాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషనుకు ప్రజలు అవసరాల నిమిత్తం సందర్శించిన సమయంలో వారికి న్యాయం జరుగుతుందన్న భరోసా కల్పించాలని పోలీస్ కమీషనర్‌ను మంత్రి ఆదేశించారు.

## ఆళ్ళపల్లిలో క్షుద్ర పూజలు కలకలం



ఆళ్ళపల్లి అగష్టు 05 ప్రభాతవార్త:

మండలకేంద్రంలో ఆళ్లపల్లిలో గ్రామ శివారులో క్షుద్ర పూజలు కలకలం సృష్టించాయి నాల్గోవ తారిఖు ఆదివారం అమవాస్యకావడంతో గ్రామ శివారిలో రహదారి పక్కనే మంత్రగాళ్ళు క్షుద్ర పూజలు ఆనవాల్లు ఉండటం ఆ ప్రదేశంలో పసుపు కుంకుమ ఎర్రటి వస్త్రాలు కుండలు నిమ్మకాయలు గుమ్మడి కాయలు ఊర పంది కోడి బలి ఇవ్వడంతో మంత్రగాల్లు సాయాన్య ప్రజలును భయబ్రాంతులకు గురిచేస్తున్నారు.ఇంతవరకు ఇలాంటి క్షుద్ర పూజలు ఎన్నడు జరగలేదని ఆమవాస్య ఆదివారం రోజున క్షుద్రపూజలు చేయడంతో ఎం జరిగింద్దోనని ప్రజల వణికిపోతున్నారు సాయంత్రం 6 అయితే ప్రజలు బయటకు వెళ్లలేక పోతున్నారు అటువైపు రైతులు పొలాలకు వెళ్లాంటే వణికిపోతున్నారు మంత్రగాళ్ళు ఎవరి కోసం క్షుద్రపూజలు చేస్తున్నారు ఎం జరుగుంతుంది ప్రజలల్లో చర్చినీయంగ మారింది

## సింగరేణిని తన కార్పోరేట్ మిత్రులకు దారాదత్తం చేస్తున్న మోడీ:రాఘవన్



కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవితాలు అంధకారంలోకి నెట్టివేసినట్లు అయిందని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు విజయ్ రాఘవన్ అన్నారు. సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ముగింపు సభ సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అధ్యక్షతన రైల్వే స్టేషన్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో ఆరు జిల్లాల ప్రజల బతుకులకు సంబంధించిన సమస్యపై సీపీఎం రాష్ట్ర కమిటీ యాత్ర నిర్వహించిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వంలో నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని అన్నారు. అయినా ప్రజల బాధలు పట్టించుకోకుండా తన మిత్రులు కార్పొరేట్ సభ్యులకు లాభాలు తెచ్చిపెట్టడం కోసం దేశ సంపదను కట్టబెట్టడానికి ఉవ్వీళ్లూరుతున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం నలభై శాతానికి పెరిగిందని, వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేయట్లేదన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించి తక్కువ సీట్లు ఇచ్చారని, కొన్ని పార్టీలు ఆయనకు మద్దతు ఇచ్చి అధికారం ఇవ్వడానికి సహకరించాయని అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగిద్దామన్నారు. రాష్ట్ర కార్యదర్శి వరనగ సభ్యుడు వీరయ్య, పోతినేని సుదర్శన్, భూపాల్ ఆశయ్య, కాసాని ఐలయ్య, మందా నరసింహారావులు పాల్గొన్నారు.

## నేడు సీపీఐ జాతీయ నేత నారాయణ రాక

చుంచుపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:



సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ మంగళవారం కొత్తగూడెంకు రానున్నారు. చుంచుపల్లి మండలంలోని బాబూక్యాంప్ ఏరియాలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి ఆయన ప్రారంభిస్తారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా తెలిపారు. నారాయణ, కూనంనేనితో పాటు రాష్ట్ర నేతలు భాగం హేమంతరావు, పోటు ప్రసాద్, వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్, అయోధ్య, ముత్యాల విశ్వనాథం, దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్‌లు పాల్గొంటారని అన్నారు. వాసిరెడ్డి మురళి అధ్యక్షతనబహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులో అధిక సంఖ్యలో హాజరుకావాలని సాబీర్‌పాషా కోరారు.

## ఈపీ ఆపరేటర్ల సీ గ్రేడ్ వేకెన్సీలు, పదోన్నతుల భర్తీకి చర్యలు చేపట్టాలి



రుద్రంపూర్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవీఆర్‌వోసీలో ఈపీ ఆపరేటర్లకు డీ నుంచి సీ గ్రేడ్ పదోన్నతులు కల్పించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. జేవీఆర్‌వోసీ పీవో ప్రహల్లాద్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కొత్తగూడెం రీజియన్‌లోని మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు, సత్తుపల్లి ఉపరితల గనుల్లో విధులు నిర్వహిస్తున్న, పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు సంబంధించి ఈ సంవత్సరం మార్చి, సెప్టెంబర్ నాటికి డీ గ్రేడ్‌లో రెండు సంవత్సరాలు సర్వీస్ విజయవంతంగా పూర్తి చేసుకున్న, చేసుకోబోతున్న ఈపీ ఆపరేటర్లకు సీ గ్రేడ్ పదోన్నతుల ఖాళీల భర్తీకి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు క్రాంతికుమార్, బట్టి విక్రమార్క, భీముడు, మేంగని అశోక్‌కుమార్, కాసర్ల సమ్మయ్య, రామారావు, సత్తర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి


కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకే ప్రజావాణి ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్ స్పష్టం చేశారు.స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలను స్వీకరించారు.సాధ్యమైనంతవరకు ఆయా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.

ఈ సందర్భంగా తహాశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ....ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఖమ్మంకలెక్టరేట్‌కు వెళ్ళకుండానే ప్రజలు ఇక్కడ ప్రజావాణిలో అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో ప్రభాకర్‌రెడ్డి, ఏవో బి.తారాదేవి, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, మిషన్ భగీరధ ఏఈఈ బి.సతీష్, ఐబి ఏఈ డి.రమేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, లక్ష్మీ, కృష్ణకుమారి, ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతిగృహం సంక్షేమ అధికారి జే.వేణు, ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రమేష్, సీహెచ్‌వో సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## యాంటీ డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



కొత్తగూడెం క్రైం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

కొత్తగూడెం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్, ఇతర ప్రాంతాల్లో యాంటీ డ్రగ్స్‌పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం వాల్‌పోస్టర్లు అతికించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో వాటిని అతికించారు. గంజాయితో పాటు ఎదువంటి మాదక ద్రవ్యాలు కానీ విక్రయించడం, సేవించడం చేయవద్దని, ఎవరైనా విక్రయిస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాలని సీఐ శివప్రసాద్ కోరారు.

## రోడ్డు ప్రమాదంలో అప్రంటీస్ విద్యార్థికి గాయాలు





కొత్తగూడెం క్రైం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:

సింగరేణిలో అప్రంటీస్ చేస్తున్న లలిత్‌కుమార్ సోమవారం ఉదయం ఇంటి నుంచి తన బైక్‌పై వెళ్తుంగా రుద్రంపూర్ ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలోకి రాగానే టీఎస్ 28 టీ 9394 నంబర్‌గల ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఆటోను అతి వేగంగా నడుపుతూ మూడు బైక్‌లను ఢీ కొట్టడంతో పాటు ఎదురుగా వస్తున్న లలిత్‌కుమార్ బండిని ఢీ కొట్టాడు. ఈ ఘటనలో లలిత్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై లలిత్‌కుమార్ తండ్రి కరుణకుమార్ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లలిత్‌కుమార్‌ను పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లో కార్పొరేట్ ఆస్పత్రికి తరలించాలని అన్నారు. పరామర్శించిన వారిలో వర్క్‌షాప్ డీజీఎం టి.శ్రీకాంత్‌బాబు, అనీల్, ఎండీ సత్తార్‌పాషా, ఎం.అశోక్, మధుకృష్ణ, చందులాల్, చంద్రశేఖర్‌లు ఉన్నారు.

## ఈతకు వెళ్ళిన యువకుడు గల్లంతు

మధిర,ఆగస్టు5ప్రభాతవార్త



పట్టణ శివారు రైల్వేబ్రిడ్జి ప్రాంతంలో వైరానదిలో ఈతకు వెళ్ళిన యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం జరిగింది. పట్టణంలోని బంజారాకాలనీకి చెందిన అద్దంకిరవికుమార్(18) సహచరులతో కలిసి ఈత కొట్టేందుకు వెళ్ళారు. ఇటీవలి ఇసుక తవ్వకాలకోసం ఏరులో గుంటలు తీయడంతో ఈత కొట్టేసమయంలో లోతుకుగా ఉన్న ప్రాంతంలో ప్రవాహంలో కొట్టుకునిపోయి గల్లంతైనట్లు తెలిసింది. విషయాన్ని తెలుసుకున్న మధిర పట్టణ పోలీసులు రెస్క్యూటీం సభ్యులు ఈతగాళ్ళ సహాయంతో వెతుకులాడుతున్నారు. యువకుడు గల్లంతైన విషయం బంజారాకాలనీలోని మృతుని కుటుంబాల్లో విషాదాన్ని నింపింది.




## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### -ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



పట్టణంలోని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ట్రాఫిక్ నిబంధనలు, డ్రగ్స్ దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని అన్నారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాలు అతివేగం ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడంతో జరుగుతున్నాయని అన్నారు. చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి ముఖ్య కారణం ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లు నడిపే వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వలన మరణాల సంఖ్య పెరుగుతోందని అన్నారు. అలాగే విద్యార్థులు తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా ఉండాలని, అలాగే విద్యార్థులు మాదక ద్రవ్యాలకు, చెడు వ్యవసానాలకు దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తు పదార్ధాలకు బానిసలైతే భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా, ఇష్టంతో కష్టపడి పదివి ఉన్న స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్‌లు రామకృష్ణ, రమేష్, ప్రిన్సిపల్,అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.తెల్లం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :




భద్రాచలం గ్రామపంచాయతీలో కార్యాలయం నందు సోమవారం 75వ వన మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం మొదలుపెట్టగా స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు, పంచాయతీ సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్న వివాహిత

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక మేడే కాలనీ లంబాడీ తండాలో నివసించే భూక్య శైలజ (19) అనే వివాహిత సోమవారం మధ్యాహ్నం గోదావరి బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ ఎస్సై రాజేష్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జాలర్లను అప్రమత్తం చేసి మృతదేహం కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం వివాహిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. శైలజ ఇటీవల గాంధీనగర్ ఒడియా క్యాంపు వద్ద గల పంపిన గణేష్ అనే యువకుడిని ప్రేమ వివాహం చేసుకుని జీవిస్తున్న క్రమంలో ఇటీవల ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతో ఇంట్లో చిన్నపాటి గొడవలకు దారి తీయడం కారణంగా మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో కుటుంబసభ్యులు పేర్కొన్నట్లు వివరించారు.

## వీధి కుక్కల భారీ నుంచి ప్రజలను కాపాడండి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని వివిధ కాలనీలు సెంటర్‌లలో ఉన్న వీధి కుక్కల నుంచి ప్రజలను రక్షించాలని ఐటీడీఏ పీవో రాహుల్‌ను గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు బండారు శరత్‌బాబు కోరారు. ఈ మేరకు సోమవారం పీవోను ఆయనతో పాటు స్థానికులు కలిసి వినతిపత్రం అందజేశారు. 5 నుంచి 10 వరకు గుంపులుగా కుక్కలు తిరుగుతూ మోటార్ సైకిళ్లపై వెళ్ళే వారిపై కూడా అవి ఎగబడుతున్నాయని వాటి నుంచి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతూ ఐటిడిఏ పీవోని కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వమే సంరక్షణ చర్యలు చేపట్టాలని, వాటిని సంరక్షణ కేంద్రాలకు తరలించాలి కోరారు. పద్మనాభుని రవికుమార్, అనుముల గంగాధర్, పిరెంట్ల శ్రీకాంత్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జీ.రమణరెడ్డి, కోటగిరి వెంకటేశ్వరరావు, పీ.వరబాబు, రేపాక రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనంపై ర్యాలీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామపంచాయతీల అధికారుల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం, పచ్చదనంపై సోమవారం పలు గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీవో రామకృష్ణ మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మానవళి మనుగడకు చెట్లు ఎంతో ఉపయోగకరమైన వని, చెట్లు ద్వారా వచ్చే ఆక్సిజన్ మానవుల మనుగడకు, భావితరాల మనుగడకు ఉపయోగకరమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛదనం, పచ్చదనంపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్‌సీ వైద్యుడు సుభాష్, పర్ణశాల, దుమ్ముగూడెం, వైద్యఆరోగ్య సిబ్బంది, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో మరింత రాణించాలి

### -ఘనంగా ఎంపీటీసీలకు సన్మానం

### -ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

చర్ల, ప్రభాతవార్త :

ప్రజా సేవలో ప్రజాప్రతినిధులు రాణించాలని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఎంపీడీవో ఈదయ్య అధ్యక్షతన జరిగిన ఎంపీటీసీల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎంపీటీసీలుగా అయిదేళ్ళు పనిచేసిన వారి పదవి కాలం నేటితో ముగిసిందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ప్రజా సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని అన్నారు. రాజకీయ విభేధాలు లేకుండా అందరూ కలిసి పనిచేస్తే అభివృద్ది సాధ్యమవుతుందని అన్నారు. ఎంపీపీ కోదండ రామయ్య, వైస్ ఎంపీపీ ముత్యాల స్వాతి, పీఏసీఎస్ ఛైర్మన్ పరుచూరి రవికుమార్‌లు మాట్లాడుతూ .. మండల అభివృద్ధిలో ఎంపీటీసీల పాత్ర మరువలేనిదని, రాజకీయాల్లో మహిళలు మరింత రాణించాలని అన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, పలువురు ఎంపీటీసీ సభ్యులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జామాయిల్ కర్రరేటు పెంచాలి

### -బీఆర్ఎస్ పార్టీ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పేపర్ తయారీకు ప్రధాన ముడి సరుకు అయిన జామాయిల్ కర్రరేటును ఐటీసీ యాజమాన్యం పెంచాలని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, మాజీ ఎంపీపీ రేసులక్ష్మి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఆ పార్టీ రైతు కమిటీ సమావేశం సోమవారం జరిగిది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఐటీసీ భద్రాచలం పేపర్ బోర్డు యాజమాన్యం జామాయిల్ కర్ర రేటు విషయంలో ప్రాంతాల వారీగా రేట్లు నిర్ణయించడం తగదని, బూర్గంపహాడ్, ములకపల్లి, అశ్వాపురం మండలాల రైతాంగానికి టన్నుకు రూ.8వేల రేటు చెల్లిస్తుందని, భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాల రైతాంగానికి రూ.7,500లు చెల్లించి, ఈ ప్రాంత రైతులకు రూ.500లు తగ్గించడం అన్యాయమని ఆమె దుయ్యబట్టారు. ఈ ప్రాంత రైతాంగానికి కూడా టన్నుకు రూ.8వేలు చెల్లించాలని ఐటీసీ యాజమాన్యాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, తునికి కామేష్, దామెర్ల శ్రీనివాసరావు, కూనం రాజేష్, వందవాసు రామవరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న అరుణాచలంలో కుంకుమార్చన పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలంలో శ్రావణమాసం సందర్భంగా మొదటి రోజు సోమవారం అమ్మవారికి కుంకుమార్చాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో శ్రావణమాసం నెల రోజులు దేవాలయంలో అమ్మవారికి కుంకుమార్చన పూజలు జరుగుతాయని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, స్వామి వారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## లోటు బడ్జెట్ ఉన్నా పథకాలను కొనసాగిస్తాం

### -కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే వెంకట్రావు

చర్ల, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్‌ను ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తప్పక అమలు చేస్తామని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 35 మంది లబ్దిదారులకు రూ.35లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్య, ఆర్ఐలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సమీకృత వ్యవసాయం లాభదాయకం : కలెక్టర్



*కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు5 - ప్రభాతవార్త:*
సమీకృత వ్యవసాయం రైతులకు లాభదాయకమని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. సోమవారం టేకులపల్లి మండలం సులానగర్ వ్యవసాయక్షేత్రంలో పంటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు మునగ పంటను సాగుచేస్తున్న వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, సబ్సీడీలను అందిస్తామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పంటచేలల్లో నీటికుంటలను తీయించుకునే అవకాశం ఉందన్నారు. ఈ కుంటల్లో చేపలను పెంచుకుంటే లాభాలకు అవకాశం ఉంటుందన్నారు. ఎకరా భూమిలో పత్తిని ప్రధాన పంటగా, 1000 మునగ మొక్కలను అంతరపంటగా సాగు చేస్తున్న రైతును కలెక్టర్ అభినందించారు. రైతు పొలంలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ విద్యాచందన, స్థానిక అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మానం



*ఆళ్ళపల్లి అగష్టు 05 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని మండల పరిషత్ కార్యలయంలో అధికారులు ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి జెడ్పీటీసీ కొమరం హనుమంతు వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ఎంపిటీసీలకు సాల్వలతో పుష్పగుచ్చాలతో ఆత్మీయ వీడ్కోల సన్మాన మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీ సీఈఓ చంద్రశేఖర్ ఎంపిడీఓ శ్రీను ఎంపిఓ బత్తిన శ్రీనువాస్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో మండల పరిధిలోని ప్రజాత్రినిధుల సేవలు మరవ లేనివని మండలం ఎర్పాడ్డాకా మొదట ప్రజాప్రతినిధులు వీరేనని ముఖ్యంగా కరోనా సమయంలో వీరు కీలక పాత్ర పోసించారని వారన్నారు. అన్ని గ్రామాలలో ప్రజా ప్రతినిధులు ప్రజలతో అధికారలతో సమన్వయం చేసుకుంటు అబివృద్ధి దిశలో ముందుకు నడిపంచారని వారన్నారు. ఏది ఏమైనా భాదకరమైన విషయమేనని ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిదుల పదవులు మాత్రమే పోయాయని మీరు ఎప్పడు ప్రజల మద్యలోనే ఉండాలని ప్రజలకోసం సేవలు చేయాలని మీరు ఇంకా ఉన్నత పదవులలోకి వచ్చి సేవ చేయాలని వారన్నారు.ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి జెడ్పీటీసీ కొమరం హనుమంతు వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ఎంపిటీసీ సత్యావతి మాట్లాడుతూ ఐదేళ్ళ పరిపాలనలో ప్రజలతోను అదికారులతోను మీడియతోను అందరి సమన్వయంతోనే మండలంలో అభివృద్ధి పరంగా మేము సేవలు చేశామన్నారు ఏదిఏమైనప్పటికి ఇదోక మదురమైన తీపి జ్ఞాపకంమని మాతో కలిసి సని చేసిన వారందరిని మేము మర్చిపోమని ఏదిఏమైనప్పటికి ఆత్మీయ వీడ్కోల సన్మానం ఒక బాతకరమైన విషయమేనని కాని ప్రజాసామ్యంలో ఇదోక పాత్రఅని వారన్నారు. అధికారులు తోటి ప్రజా ప్రతినిధులు పత్రిక మిత్రులు పంచాయితీ సిబ్బంది ఆందరు ఘనంగా సన్మానించారు

## స్వాతంత్ర్య వేడుకలకు తపాలాశాఖ ముస్తాబు

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*
ఈ ఏడాది 78వ స్వాతంత్ర్య వేడుకలకు దేశం ముస్తాబవుతోంది.



ఈ నేపద్యంలో తపాలాశాఖ వారు జాతీయ పతకాలను విక్రయిస్తుంది. ఒక్కొక్కటి కేవలం రూ.25, కొత్తగూడెం హెడ్ పోస్టాఫీస్‌లో విక్రయిస్తున్నామని, పట్టణ ప్రజలు ఉపయోగించుకోవాలని కొత్తగూడెం హెడ్ పోస్టు మాస్టర్ సంతోష్ తెలిపారు. దీంతోపాటు పోస్టాఫీస్‌లలో వివిధ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీంలు కూడా అందుబాటులో ఉన్నాయని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తపాలాసేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి




*జూలూరుపాడు, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*
భారత ప్రభుత్వం తపాలా శాఖ కొత్తగూడెం సబ్ డివిజన్‌కు చెందిన జూలూరుపాడు సబ్ పోస్టాఫీస్ పరిధిలో భోజ్యాతండాలో డీసీడీపీ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో భాగంగా పోస్టాఫీస్‌లో లభిస్తున్న అన్ని రకాల సీవోఎస్‌బీ, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ సేవల గురించి కొత్తగూడెం అసిస్టెంట్ సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్ చౌదరి అన్నారు. పోటీ ప్రపంచంలో తపాలా శాఖ గ్రామ ప్రజల కోసం గ్రామీణ, చిన్న మొత్తాల పొదుపు, సేవింగ్ అకౌంట్, పీపీఎఫ్, టీడీ, ఎస్‌సీఎస్ఎస్, ఎంఎస్ఎస్‌సీ రింకరింగ్‌తో అధిక వడ్డీ అకౌంట్ గ్రామీణ తపాలా జీవిత బీమా, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రొఫెషనల్ డిగ్రీ ఉన్న వారు తపాలా జీవిత బీమా పథకం పొందవచ్చని చెప్పారు. తక్కువ ప్రీమియం అధిక బోనస్ పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవోఎస్ సత్యనారాయణ, రాజేం దర్, బీపీఎం ఉపేందర్, గ్రామస్తులు, బీవోలు, బీపీఎంలు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన అటవీ అధికారులు



*జూలూరుపాడు, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*
మండల కేంద్రంలోని అటవీశాఖ కాంప్లెక్స్‌లో సోమవారం ఎఫ్‌డీవో కోటేశ్వరరావు మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమంలో పాల్గొని కాంప్లెక్స్‌లో చెత్తను తొలగింపజేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు రేంజ్ అధికారి ప్రసాదరావు, సెక్షన్ ఆఫీసర్లు హనుమంతు, మల్లయ్య, సలీం, బీట్ ఆఫీసర్లు రేఖ, వెంకటేశ్వర్లు, విజయ, శ్రీలత, అనిత, కిషోర్, రహీం, శ్రావణ్, శరణ్‌లు పాల్గొన్నారు.

## పరిశుభ్రత కనిపించాలి : అదనపు కలెక్టర్



*జూలూరుపాడు, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*
గ్రామాల్లో పారిశుధ్యం లేకుండా పరిశుభ్రత కనిపించాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మండలాన్ని సందర్శించారు. మండల పరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం కారణంగా వీధుల వెంట మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పారిశుధ్య లోపం ఏర్పడితే దోమలు విజృంభిస్తాయని, తద్వారా ప్రజలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందన్నారు. తాగి పడేసిన కొబ్బరిబోండాలు, టైర్లు, పాడైపోయిన ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతర వస్తువుల్లో వర్షపునీరు , మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. అనంతరం గ్రామంలో బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తులసీరాం, పంచాయతీ కార్యదర్శులు అశోక్, హరిబాబు పాల్గొన్నారు.

## 7న వృత్తి శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష

*రుద్రంపూర్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*
ఏరియా సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఈ నెల 7వ తేదీన ఆర్‌సీవోఏ క్లబ్ రుద్రంపూర్‌లో రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం శాలెంరాజు తెలిపారు. మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు పూర్తి చేసిన మహిళలకు ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు రాత పరీక్ష ఉంటుందని, ఖాధీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు అందజేస్తారని తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు వెనక్కు తీసుకోవాలి



*చంద్రుగొండ, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*
సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు వెనుకకు తీసుకోవాలని మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య అన్నారు. చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు ఇల్లంగి బాలకృష్ణ అధ్యక్షతన నిరసన చేపట్టడం జరిగింది. ఈ నిరసను ఉద్దేశించి కాంతయ్య మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, బీజేపీ ప్రభుత్వం కనుసన్నల్లో నడుస్తున్నారని, భూమి, ఉద్యోగాలు, ఆర్థిక స్థితిగతులు, సామాజిక స్థితి, ఎస్సీ జనాభా ఇవన్నీ పరిగణలోకి తీసుకోకుండా రాజకీయ కక్షలో భాగంగా వేశారని, అదే విధంగా దేశంలో అనేక అపరిష్కృత సమస్యలు అలానే ఉన్నాయని, అంటరానితనం, కుల వివక్షత, ఢిల్లీ నుంఇ గల్లీ వరకు ఉందని, దీనిమీద మాట్లాడని కేంద్ర ప్రభుత్వం ఒక సున్నితమైన అంశాన్ని ఓట్లు కోసం ఎస్సీల్లో ఉన్న ఉప కులాల మధ్య చిచ్చు పెట్టడం దారుణమని అన్నారు. వర్గీకరణ తీర్పు ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాఆలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బడుగు శంకర్, తలారి నాగరాజు, దాసరిబాబు, బేతి రాంబాబు, తలారి రాంబాబు, బడుగు వెంకటేశ్వర్లు, తలారి, పవన్, కల్యాణ్, బేతి నాగబాబు, రాయి, రాజా, దాసరి రామారావు, బడుగు కృష్ణవేణి, తంబళ్ల మంగయ్య, అయ్యన్నపాలెం, గానుగపాడు , రేపల్లెవాడ గ్రామాల నుంచి పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలందించే అవకాశం అరుదైన గౌరవం



*చుంచుపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:*
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజాసేవతోనే సరైన గుర్తింపు లభిస్తుందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పాలకవర్గం ఎంపీటీసీల వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధిగా ఐదేళ్లపాటు ప్రజా సేవచేసే అవకాశం లభించడం అరుదైన గౌరవమని, దాన్ని సమర్ధవంతంగా నిర్వహించారని ఆశిస్తున్నట్లు చెప్పారు. మరోసారి అవకాశం రావాలంటే ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను అధికారులు, ప్రరజా ప్రతినిధులు శాలువకప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీటీడీఓ అశోక్‌కుమార్, ఎంపీవో సత్యనారాయణ, ఎంపీపీ బదావత్ శాంతి, సీపీఐ జిల్లా నాయకుడు వాసిరెడ్డి మురళి పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

*కొత్తగూడెం కలెక్టరేట్, ఆగస్టు5 - ప్రభాతవార్త:*
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాంగణ నియామకాలను నిర్వహిస్తున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సులోచన తెలిపారు. ఈనెల 8న కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్‌సీఎల్ టెక్ సంస్థ 'టెక్‌బీ' పేరిట ప్రాంగణ నియామకాలను చేపడుతుందన్నారు. ఇంటర్‌లో 75శాతం కలిగి ఉన్న విద్యార్థులు ఎంపికలకు హాజరుకావాలని సూచించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు సంస్థ వెబ్‌సైట్ హెచ్‌సీఎల్‌టీబీ.తెలంగాణను సందర్శించాలన్నారు.

## పచ్చదనం స్వచ్ఛదనంతోనే మానవాళికి మనుగడ





లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:
పచ్చదనం స్వచ్ఛదనంతోనే సమస్త మానవాళికి మెరుగైన మనుగడ సాధ్యమవుతుందని, కలుషిత వాతావరణంతోనే విపత్కర పరిస్థితులు, ప్రకృతి విపత్తులు ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమాన్ని మండలంలోని శ్రీనగర్‌కాలనీలో సోమవారం ఆయన ప్రారంభించారు. గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం శ్రమదానంలో పాల్గొన్నారు. మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా చేయడం కేవలం ప్రభుత్వ కార్యక్రమంగానే భావించవద్దని, ప్రతీ ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చలపతిరావు, ఎంపీవో శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎంపీటీసీ కొల్లు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్‌కాలనీలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:
పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మతో కలిసి మొక్కలు నాటి శ్రమదానం చేశారు. ఎంపీటీసీ ప్రజలకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ఎంపీడీవో చలపతి, ఎంపీవో శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ వెంకటయ్య, బిల్ కలెక్టర్ లక్ష్మణ్, లగడపాటి.అన్వర్‌పాషా, వట్టికొండ సాంబశివరావులు పాల్గొన్నారు.

## పాఠశాల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 5 - ప్రభాతవార్త:
శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు కలిసి వినతి పత్రాన్ని అందించారు. 125 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయురాలు ఉండటం వల్ల విద్యార్థులకు సరైన బోధన అందడం లేదని తల్లిదండ్రులు ఆరోపించారు. గతంలో ఈ పాఠశాల హెచ్‌ఎంగా ఉన్న జ్యోతిరాణి బొమ్మనపల్లికి బదిలీ కావడంతో నూతన హెచ్‌ఎం రెండు రోజులే ఇక్కడ విధులు నిర్వహించి పదోన్నతిపై బదిలీ అయి వెళ్లిపోయారని, ఇప్పుడు ఒక్కరే టీచర్ ఉన్నారని, వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే డీఈవో, ఎంఈవోలతో ఫోన్‌లో మాట్లాడి ముగ్గురు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు.

## మండల పరిషత్ పాలకవర్గ వీడ్కోలు సమావేశం

ములకలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:



మండల పరిషత్ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులు పదవీ వీడ్కోలు సమావేశం సోమవారం ఘనంగా జరిగింది. ఎంపిడిఒ మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపిపి మట్ల నాగమణి, జెడ్పీటిసి సున్నం నాగమణిలతో పాటు ఇతర ఎంపిటిసిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ అయిదు సంవత్సరాల కాలంలో మండలంలో చేపట్టిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపిఒ లక్ష్మయ్య, ఎంపిటిసిలు పుల్లారావు, మడకం విజయ, నూపా సరోజిని, తాటి తులసి, శనగపాటి మోహనమణి, కొర్రి భద్రం, పొడియం వెంకటేశ్వర్లు, సునన o సునీత, వివిధ పార్టీల రాజకీయ నాయకులు నరాటి ప్రసాద్, తాండ్ర రాంబాబు, ముదిగొండ గోపి, మోరంపూడి అప్పారావు, కొమరయ్య, సీతారాములు, చంద్రరావు, కృష్ణ పాల్గొన్నారు.

## మూకమామిడి ప్రాజెక్టు మరమ్మత్తు పనులు చేయాలి




ములకలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:
మండలంలోని మూకమామిడి మద్య తరహా ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిపిఐఎంఎల్ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ప్రాజెక్టులో జరుగుతున్న పనులను మండల కమిటి ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూకమామిడి ప్రాజెక్టుకు నిధులు మంజూరి చేసి ఎడమ కాలువ, కుడి కాలువలకు మరమ్మత్తులు పూర్తి చేసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని కోరారు. వర్షాలకు ఐదు నెలల క్రితం పెద్ద పెద్ద గండ్లు పడ్డాయి అని ఈ విషయంపై అనేకసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా రైతుల సమస్యలు పట్టించుకోవాలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎ గ్రగొర్ల రామారావు, శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు, ఆయకట్టు రైతులు పాయం రాజులు, పాపారావు, వెంకటేశ్వర్లు, నాగేష్, గోపాలరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలి

ములకలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:





కార్మిక వర్గానికి కనీస వేతన చట్టం అమలు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఎఐటియుసి 2వ మహాసభను ములకలపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం, సంఘటిత, అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇటీవల బడ్జెట్‌లు ప్రవేశపెట్టిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ప్రయోజకరంగా ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. ప్రస్తుత తరుణంలో ఒక మనిషి జీవించాలంటే కనీస వేతనం రూ.26వేలు ప్రతినెల ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కోట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను లేబర్ కోడ్‌లుగా మార్చాలనే కుట్ర కేంద్రం చేసు్తదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదానీ, అంబానీలకు అప్పజెప్పేందుకు కృషి చేస్తుందని విమర్శించారు. కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఎఐటియుసి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, మల్లికార్జున్, యూసఫ్, నరాటి రమేష్, కొర్రి భద్రం, జబ్బార్, నకిరికంటి పుల్లారావు, మిర్యాల వెంకన్న, నారం సునీత, సావిత్రి, సఫియా, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలకు తిలోదకాలు

### నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూముల లీజులు

ములకలపల్లి, ఆగస్టు 05 ప్రభాతవార్త:
ఏజెన్సీలో కార్పొరేట్ వ్యవసాయ దారుల భాగోతాలు ఒక్కొక్కటికి వెలుగు చూస్తున్నాయి. ఆదివాసీల అమాయకత్వాన్ని అవసరాలను ఆసరాగా చేసుకొని ఏడాదికి రూ.30వేలు నడుస్తున్న కవులును కారు చౌకగా కేవలం రూ.4వేలు కవులు చెల్లిస్తున్నారు. వాస్తవానికి గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో నీటి సౌకర్యం ఉన్న భూములకు



రూ.20వేలు నడుస్తున్నా భూముల అభివృద్ధి పేరుతో కేవలం గిరిజనుల నుండి రూ.4వేలు కవులుకు తీసుకొని కొందరు దళారులు కార్పొరేట్ దారులకు ఎకరాకు రూ.30వేల లీజుకు ఇస్తూ లాభాలు గడిస్తున్నారు. నిబంధనల ప్రకారం ఏజెన్సీలో గిరిజన భూములను గిరిజనేతరులు క్రయ, విక్రయాలు చేయడం కాని, లీజులకు ఇవ్వడం కాని చేయడం చట్టవిరుద్ధం. కాని నిబంధనలను తుంగలో తొక్కుతూ కొందరు దళారులు గిరిజనుల భూములను తక్కువ రేటుకు కవులుకు తీసుకొని ఎక్కువ రేట్లకు ఇస్తున్నారు. ఈ క్రమంలో దళారులు బరితెగించి ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా గిరిజనులతో లీజు పత్రాలను రాయించుకుంటున్నారు. మండలంలోని గండిగ్రోలు గ్రామంలో ఓ దళారి గిరిజనుల నుండి అగ్రిమెంట్ వ్రాయించుకున్న అగ్రిమెంట్ పత్రం ప్రభాతవార్తకు చిక్కడంతో విషయం వెలుగులోకి వచ్చింది.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## రాష్ట్రాన్ని పచ్చదనంగా, పరిశుభ్రంగా ఉంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




పాల్వంచ టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో సోమవారం అధికారికంగా నిర్వహించిన పలు కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. గ్రామంలో ప్రజలు, విద్యార్థుల, ప్రజాప్రతినిధులు, అధికారులతో ర్యాలీ నిర్వహించారు. శ్రమదానం చేసి, చెత్తను ఎత్తివేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం, పరిశుభ్రతను ప్రోత్సహించడం ద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపర్చడానికి దోహదపడుతుందని అన్నారు. ఇంటింట మొక్కలు నాటి పచ్చదనాన్ని మెరుగుపర్చాలన్నారు. నివాస ప్రాంతాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజల్లో చైతన్యం కలిగించేలా అధికారులు కృషి చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి తిరుపతయ్య, జెడ్పీటీసీ మెంబర్ బరపటి వాసుదేవరావు, ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, పంచాయతీ ప్రత్యేక అదకిఅరి బి.నారాయణ, ఎంపీటీసీ మూడ్ ఉషారాణి, ఎంఈవో శ్రీరాంమూర్తి, ఉపాధిహామీ పీవో రంగా, పంచాయతీ సెక్రటరీ సాయిరాం, మాజీ సర్పంచ్ అనీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవచేసే ప్రజాప్రతినిధులు కావడం పూర్వజన్మ సుకృతం

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల, కోనేరు



పాల్వంచ టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:
ప్రజలకు సేవ చేసేందుకు, ప్రజలచే ఎన్నుకోబడి ప్రజాప్రతినిధులు కావడం పూర్వజన్మ సుకృతమని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలోని జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతిలతో పాటు 10 మంది ఎంపీటీసీల పదవీ కాలం మంగళవారంతో ముగియనుండటంతో వారికి వీడ్కోలు సన్మాన కార్యక్రమం జరిగింది. సోమవారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కొత్వాలతో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని), సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులతో పాటు అధికారులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సిఎం భూమిపూజలు

## - ఘనస్వాగతాలు పలికిన రైతులు,ప్రజలు

మధిర,ఆగస్టు5(ప్రభాతవార్త)

మధిర శాసనసభ్యుడు, డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క సోమవారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధికార్యక్రమాలకు భూమిపూజలు నిర్వహించారు. తొలుత మధిర నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మండల పరిధిలోని యండపల్లి రెవెన్యూ సర్వేనెం.62,73లో 84ఎకరాలలో రూ.44కోట్ల వ్యయంతో కొత్తగా ఏర్పాటుచేయనున్న ఇండస్ట్రియల్ పార్కుకు ఆయన భూమిపూజ చేసారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో ఆయన అధికారులు, ప్రజాప్రతి నిధులతో కలిసి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అనంతరం అక్కడినుండి కృష్ణాపురం గ్రామానికి



చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఎడ్లబండ్లలో ఊరేగింపుగా డప్పువాయిద్యాలతో స్వాగతం పలికి వేదికవద్దకు తోడ్కొని వెళ్ళారు. రైతుల పక్షాన ప్రభుత్వం రుణమాఫీచేయడంతో పాటు బడ్జెట్‌లో నిధులు కేటాయింపులో ప్రాధాన్యత కల్పించడం పట్ల రైతులు ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రత్యేకంగా తయారుచేసిన నాగలిని నిడమానూరు వంశీ ద్వారా నాయకులు రైతులపక్షాన బహూకరించారు. అనంతరం మునగాల- నక్కలగరుబు గ్రామాల మధ్య పిఆర్‌రోడ్డుకు, రాయపట్నం-మడుపల్లి ,దేశినేనిపాలెం-మడుపల్లి గ్రామాల మధ్య రూ.6.50కోట్లతో చేపట్టనున్న బిటిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసారు. మడుపల్లి-శివాపురం గ్రామాల మధ్య రూ.60లక్షలతో చేపట్టనున్న రహదారికి భూమిపూజ చేసారు. ఈకార్యక్రమాల్లో మధిర మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలతజయాకర్, వైస్‌పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి, ఎంపిపి లలిత,మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్, నాయకులు చావావేణు, రంగాహను మంతరావు, పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, వెంచయ్య, మిర్యాలరమణ, బాలరాజు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చీదిరాల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఉన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి...

బోనకల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి అని ఆర్డీవో జి గణేష్ సోమవారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసల కోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి నిర్వహించి ప్రజలకు మరింత దగ్గర ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వస్తున్న ప్రతి ఒక్కరి ధరఖాస్తుపై సంబంధిత శాఖాధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. ధరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో మొత్తం 64ధరఖాస్తులను స్వీకరించనట్లు



తహాశీల్దార్ పున్నం చందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎంపీడీవో వివిఎస్ శాస్త్రీ, విద్యుత్ ఏఈ ఉమామహేశ్వరరావు, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, సీహెచ్‌వో శ్రీనివాసరావు, ఏపీఎం పద్మలత, ఏఈవోలు, జేఈఏఈ రాజేష్, పంచాయితీరాజ్ డీఈ నవీన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అనిమల్, అస్బెండరీ అవినాసన, ట్రైబల్ వెల్ఫేర్ దర్శ, రోడ్ అండ్ బిల్డింగ్ ఏఈ శ్రీకాంత్, ఐసీడీఎస్ రమాదేవి, సోషల్ వెల్ఫేర్ డీఈ మార్థమ్మ, పిషరిస్ ఏఈ చాముండేశ్వరి తదితరులున్నారు.

- పలు సమస్యలపై ఫిర్యాదులు....

మండలంలోని మోటమర్రి గ్రామ ప్రజలు మా మరీదు నర్సింహారావు ఇంటి దగ్గర నుండి బుర్రి నాగేశ్వరరావు ఇంటి వరకు గ్రామ పంచాయితీదారిని ఆక్రమించి కొందరు ఇంటి నిర్మాణం చేసుకున్నట్లు, దారిని పునరుద్దరించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. చిరునోముల గ్రామానికి చెందిన గుంపుల మీరమ్మ అనే వృద్ధురాలు అదే గ్రామానికి చెందిన పంతి మల్లయ్య అనే వ్యక్తి తన ఇంటిని తప్పుడు పత్రాలు సృష్టించుకుని ఆక్రమించాడని, తన ఇంటిని తిరిగి తనకే అప్పగించాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. ఆయా గ్రామాల రైతులు తమకు రైతుబంధు జమ అవలేదని, విద్యుత్ సమస్యలపై ఇల్లు, ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు తదితర అంశాలపై ప్రజావాణి ఫిర్యాదు చేశారు. పలు గ్రామాల్లో సీసీ రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు ఫిర్యాదు చేశారు.

# అంబేద్కర్, గాంధీ విగ్రహాల ఆవిష్కరణ



కల్లూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త

స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జాతి పిత మహాత్మాగాంధి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహాలను సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ లింగాల కమల్‌రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మహానుభావుల విగ్రహాలను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలతో ప్రజల మధ్య పదవులు ఉన్నా, లేకపోయినా, పదవి ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల కోసం ప్రజల మధ్య ఉంటూ ఎల్లవేళలా ప్రజల సహృదయాలలో ఉంటారన్నారు. ఎంపిపి బీరవల్లి రఘు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామ పంచాయితీలో ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులను అందరికీ పంచామని శాశ్వతమైన పనులు చేపించామని పేర్కొన్నారు. పాలకవర్గం పదవి విరమణ సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్‌తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొనగా, బదిలీపై వెళ్ళిన కార్యదర్శులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌ను పరిశీలించిన డిపో మేనేజర్ దినేష్‌కుమార్




బోనకల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్‌కు కొన్ని రోజులుగా బస్సులు రాకుండా నిరుపయోగంగా ఉండటంతో సోమవారం ఖమ్మం డిపో మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దినేష్‌కుమార్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లుతో కలిసి బోనకల్ బస్‌స్టాండ్‌ను పరిశీలించారు. బస్టాండ్ అభివృద్ధి కమిటీ సభ్యులు రావుట్ల సత్యనారాయణ, పల్లబోతుల గోపి, షేక్ వజీర్, బీరువాల కృష్ణ, దేగల వేలాద్రి, పులఖండం శ్రీను, స్థానికులతో కలిసి డీఎంకు బస్టాండ్‌కు బస్సులు రాకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వివరించారు. స్థానికంగా నివసిస్తున్న సుమారు 2వేల జనాభాతో పాటు ఇటువైపు ఉన్న గ్రామాల ప్రజలు ఖమ్మం వెళ్ళుటకు రైల్వే ట్రాక్ దాటి వెళ్ళవలసి వస్తుందని, జగ్గయ్యపేట, వైరా, మధిర, లాంటి ప్రాంతాలకు వెళ్ళుటకు పలు ఇబ్బందులు పడుతున్నామని, బస్టాండ్‌కు తిరిగి బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన డీఎం ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్ళి త్వరలోనే బస్సులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు గారుస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు



ఎర్రుపాలెం, ఆగస్టు 5, ప్రభాతవార్త :

బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలలో ఎన్‌హెచ్ఎం (నేషనల్ హెల్త్ మిషన్) ద్వారా ఎంఎల్‌హెచ్‌పి (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్)లను నియమించారు. ఈ సందర్భంగా గ్రామాలలో అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ పరీక్షలు నియంత్రణ, నివారణ, గర్భిణీ ప్రసవ సేవలు, బాల్య, కిషోర సేవలు వంటి వివిధ 12రకాల ఆరోగ్య సేవలు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించవలసి ఉంటుంది. కానీ వీరు వారి డ్యూటీలకు ఉదయం లేటుగా వచ్చి సమయానికి ముందే వెళ్ళిపోవడం జరుగుతుంది. గ్రామాలలో ప్రజలు ఉదయం పనికి వెళ్ళిన తర్వాత వచ్చి వారు మధ్యాహ్నం పని నుంచి వచ్చే సరికి వెళ్ళిపోతున్నారు. గ్రామీన ప్రాంతాల్లో నివసించే పేద ప్రజల కోసం ప్రభుత్వం ఏ ఉద్దేశం కోసం వారిని నియమించిందో... దానిని వారు నీరు గారుస్తున్నారని బనిగండ్లపాడు ప్రభుత్వ ఆస్పత్రిలో రెగ్యులర్ డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వల్ల వారి మీద నియంత్రణ లేకుండా పోయింది. వారు సమయం ప్రకారంగా ఆరోగ్య ఉపకేంద్రాలలో అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించే విధంగా పై అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రుణమాఫీతో పాటు హామీలన్ని అమలుచేయాలి



మధిర,ఆగస్టు5(ప్రభాతవార్త)

రాష్ట్రప్రభుత్వం రైతురుణమాఫీతో పాటు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన అన్ని హామీలను అమలుచేయాలని సిపిఎం అనుబంధ రైతుసంఘం ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసింది. సోమవారం మధిరలోని బోడేపూడి భవన్‌లో అధ్యక్షుడు పాపినేనిరామనర్సయ్య అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో మండల కార్యదర్శి మందాసైదులు మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను షరతులు లేకుండా అమలుచేయాలని అన్నారు. కౌలురైతులను ప్రభుత్వం విస్మరించవద్దన్నారు. సాంకేతికకారణాలను చూపి రుణమాఫీకి చాలా కుటుంబాలకు మాఫీని దూరం చేయడం సరికాదన్నారు. రైతులకు గిట్టుబాటుధర అందించాలని, ఎరువులు,పురుగుమందులపై నియంత్రణ ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేసారు. సంఘం నాయకులు అమరావతి మోహన్‌రెడ్డి,పుచ్చకాయలకిశోర్,అంకెశివయ్య,పూట్లనర్సింహారావు,ఒడిత్యా లాలూ,మిర్యాలనాగేశ్వరరావు,బుక్యానాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

కల్లూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త

కల్లూరు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 42 దరఖాస్తులు అందాయని ఆర్డిఓ రాజేంద్ర, తహశీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. అధికంగా రెవెన్యూ వివాదాలు, పరిష్కారాలు, రిజిస్ట్రేషన్లపై వచ్చాయని వెల్లడించారు. కల్లూరు పట్టణంతో పాటు పేరువంచ, బత్తులపల్లి తదితర గ్రామాల నుండి ప్రజలు తమ తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో ఆర్జీలను అందించారని తెలిపారు. పరిష్కార మార్గాలను చూస్తున్నామని తెలిపారు.

# రోడ్లు, డ్రైన్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

### పారిశుద్ధ్యంపై అందరూ సమిష్టిగా పని చేయాలి

### అధికారులు, కార్పొరేటర్లు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలి

### కౌన్సిల్ సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల



కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త: నగరంలో ఖమ్మం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన 11 అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఎజెండా అంశాలను ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో రోడ్లను,డ్రైన్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతుంటే అధికారులకు కనిపించడం లేదాని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు చేపడుతుంటే ఏం చేస్తున్నారని కార్పొరేటర్లకు ఎందుకు డ్రైన్లు, మూసి ర్యాంపులు కట్టనిస్తున్నారని మంత్రి ఆరోపించారు. ఎంతటి వారైనా డ్రైన్లను రోడ్లను ఆక్రమించి తీర్మానాలు చేపడితే కార్పొరేటర్ల సహకారంతో వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. నిర్దిష్ట సమయాన్ని విధించి ఆక్రమణల తొలగింపులను పూర్తిచేయాలన్నారు. ప్రజలు నగరంలో పారిశుద్ధ్యం బాగా లేదనే అభిప్రాయంతో ఉన్నారని 4నెలల నుంచి ఇక్కడ పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని తాను చెబుతున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఖాళీ స్థలాల్లో మురుగును తొలగించి స్థల యజమానులకు జరిమానా విధించడంలో ఇబ్బంది ఏమి వచ్చిందని అధికారులను ప్రశ్నించారు. 10 నుంచి 15 రోజుల్లో నగరంలోని ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని అధికారులను ఆదేశించారు. అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాల్లో పందులు తిరిగి దోమలు పెరుగుతుండటంతో నగరంలో సీజనల్ వ్యాధులు కూడా విస్తరిస్తున్నాయి. కౌన్సిల్ సమావేశ సమయంలో సంబంధిత జిల్లా అధికారుల యంత్రాంగం అందరూ హాజరుకావాలన్నారు. కుక్కలు, కోతుల సమస్యల నుండి ఎలాంటి చర్యలు తీసుకోవాలో సభ్యులు సూచనలు సలహాలు తెలపాలన్నారు. నూతన కమీషనర్ పనితీరు ఎలా ఉందో సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై అందరూ సమిష్టిగా బాధ్యతగా పనిచేసి ఖమ్మం కార్పొరేషన్‌కు మంచి పేరును తీసుకురావాలని మంత్రి అన్నారు. పెరుగుతున్న నగర జనాభా దృష్టిలో ఉంచుకొని అవసరాలకునుగుణంగా పారిశుద్ధ్య నిర్వహణకు నూతన ట్రాక్టర్ కొనుగోలుకు టెండర్లు ఆమోదించటం జరిగింది. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఎల్ఆర్ఎస్ పొరపాట్లు జరగకూడదని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. లేవుట్ చేయాలనుకున్నప్పుడు న్యాయబద్ధంగా, వాస్తవంగా చేయాలన్నారు. పెవిలియన్ గ్రౌండ్ ఒక రోజు అద్దె ప్రతిపాదనను ఆదాయం పెరిగేలా చూసుకోవాలని మంత్రికి సూచించారు. డంప్‌యార్డ్‌కు కోటి 50లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు ప్రతిపాదనను చర్చించారు. టియుఎఫ్ఐడిసి నిధుల నుండి మంజూరైన 100 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ డివిజన్లలో చేపట్టే అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి సూచించారు. సమస్యలను అధికారులకు కార్పొరేటర్లు చెబుతుంటే ఎందుకు స్పందించడం లేదని వ్యవస్థలో సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. నగరం విస్తరిస్తుందని దీంతో పని పెరుగుతుందని దీనికి తగ్గట్టుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెంచుకొని పనిచేయాలన్నారు. డంపింగ్ యార్డ్ సమస్యను త్వరలోనే పరిష్కారం చూపుతామని మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఉప మేయర్ ఫాతిమా జోహార, కమిషనర్ అభిషేక్ అగస్త్య, సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, సభ్యులు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ పబ్లిక్ హెల్త్, ఎలక్ట్రిసిటీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే మూల్యం తప్పదు

### నామాల అజాద్ పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి

### ఖమ్మంలో విద్యార్థులు భారీ ర్యాలీ

ఖమ్మం విద్యావిభాగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కేసీఆర్‌ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల అజాద్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌లు హెచ్చరించారు. స్థానిక కాల్వొడ్డు నుండి జూబ్లీక్లబ్, మయూరి సెంటర్, పాత బస్టాండ్ మీదుగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర సిగ్నల్స్ వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పిడిఎస్‌యు ప్రతినిధి బృందం అదనపు కలెక్టర్ మధుసూదన్‌కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా జనరల్ యూనివర్సిటీ హామీని జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉండి కూడా కనీస ప్రస్తావన తీసుకురాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగా అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీలు ఇచ్చి బడ్జెట్లో 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి కేవలం 7.8శాతం నిధులు మాత్రమే కేటాయించడం దుర్మార్గం అన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయనటువంటి ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి అయిన కనీసం విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. వసతి గృహ విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నారని విమర్శించారు. ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచాలని గతంలో డిమాండ్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి ఆ ప్రస్తావన తేవడం లేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు టి.లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు సతీష్, జిల్లా నాయకులు శేషి, వినయ్, కార్తిక్, నాయకులు ప్రసాద్, వంశీ, గోపి,యశ్వంతిప్రష్ణు, నరేందర్, మమత, సంధ్య,శ్రీలక్ష్మి,భూమిక, అనూష పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడు మన 'కంచర్ల'

- రాజకీయాలకే తన జీవితం అంకితం
- అందరి మన్ననలు పొందిన వాడు
- కరోనా సమయంలో ప్రత్యేక కార్యక్రమాలు
- నాలుగేళ్లు వైస్ చైర్మన్‌గా, ఎనిమిది నెలలు జెడ్పీ చైర్మన్‌గా
- ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ధైర్యంగా నిలబడిన ధీరుడు
- జెడ్పీచైర్మన్‌గా నేటితో పదవీకాలం పూర్తి

కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త: "ఆ పేరంటే అందరికీ సుపరిచితమే... అందరి నోట్లో ఎప్పుడూ నానే పేరు... చోటామోటా నాయకుల నుంచి బడా నాయకుల వరకు... కిందిస్థాయి సిబ్బంది ఉన్న ఉన్నతస్థాయి అధికారుల దాకా ఆయనకు ఉన్న పలుకుబడి చెప్పనక్కర్లేదు... తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం వర్ణణాతీతం.. అపర చాణిక్యుడు.. రాజకీయ కురవృద్ధుడు...అందరి మన్ననలు పొందిన వాడు... ఎలాంటి ఆదరణలేని పార్టీకి జిల్లా సారధిగా నడుం బిగించి అవిరళ కృషి చేసిన ధీరోధాత్తుడు... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో తన వయస్సును సైతం లెక్కచేయకుండా ముందుండి ఉద్యమాన్ని నడిపించిన ధీరుడు... ఆయన చేసిన త్యాగం, పోరాటానికి ప్రతిఫలంగా జెడ్పీ చైర్మన్ పదవి ఆయన్ని వరించింది... తాను రాజకీయాల్లో ఎలాంటి పదవులు లేకపోయినా కానీ జనం కోసం పరితపించే మహామనిషి తనకు పదవి వస్తే ఇంక ఊకోరుగా.. నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తన పదవీకాలంలో పనిచేశారు. కేవలం సినిమా థియేటర్ అధినేతగానే కాకుండా రాజకీయనాయకుడిగా సుపరిచితులైన కంచర్ల చంద్రశేఖర్‌రావు జెడ్పీ వైస్ చైర్మన్‌గా పదవిని అలంకరించి ఇప్పుడు జెడ్పీ చైర్మన్ పదవీ కాలాన్ని పూర్తి చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో తొలి జెడ్పీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు లక్కు ఫుల్‌గా కలిసొచ్చింది... శాసనసభ ఎన్నికల్లో అప్పటి జెడ్పీచైర్మన్ పోటీ చేసి గెలుపొందడంతో వైస్ చైర్మన్‌గా ఉన్న కంచర్లకు చైర్మన్ స్థానం దక్కింది. తన రాజకీయ జీవితానికి మంచి ప్రతిఫలం లభించినట్లైంది."



**- అందరి మన్ననలు పొందిన వాడు. కంచర్ల....**

తెలంగాణ ఉద్యమం తర్వాత జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో కంచర్ల చంద్రశేఖర్‌రావు చుంచుపల్లి జెడ్పీటీసీగా అఖండ మెజార్టీతో గెలుపొందారు. అదే విధంగా జెడ్పీ వైస్ చైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు. తాను జెడ్పీటీసీగా ఉన్న చుంచుపల్లి మండలంలోని 18 గ్రామాల్లో పూర్తిగా రోడ్డు సౌకర్యాలు కల్పించారు. అరకొర సమస్యలు తప్ప ప్రజలకు అవసరమైన అన్ని సమస్యలను తీర్చారు. దాదాపుగా అభివృద్ధి పనులు చేపట్టాం. వైస్ చైర్మన్‌గా, చైర్మన్‌గా నిధుల కొరత ఉన్నప్పటికీ అధికారులు, కలెక్టర్ సహకారంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కరోనా సమయంలో కూడా ఆయన అవిరళ కృషి చేశారు. క్వారంటైన్‌లో ఉన్న వారి ఇళ్లకు వెళ్లి నిత్యావసరాలు అందించడంతో పాటు నిరంతరం పారిశుధ్యపనులు దగ్గరుండి చేయించారు. పంచాయతీల్లోని ప్రతీ గ్రామంలో ఆయన పర్యటించి సమస్యలను స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చొరవ చూపించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులకు కోసం నిధులను రాబట్టి శరవేగంగా పనులు జరిగేలా కృషి చేశారు. ఆయన చేసిన కృషిని చూసిన వారందరూ అభినందనలు తెలుపుతున్నారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన కంచర్లకు జిల్లా ప్రజలు ఆత్మీయంగా వీడ్కోలు పలుకుతున్నారు. ఆయన సేవలకు ఏదైనా ఒక నామినేటెడ్ పదవిని ఇస్తే ప్రజలకు మరింత సేవలు చేస్తారని ఆయన అభిమానులు, జిల్లా వాసులు ఆకాంక్షిస్తున్నారు.

**- కోవిడ్ సమయంలో ఆయన సహకారం మరువలేనిది : డాక్టర్ రవిబాబు నాయక్, డీసీహెచ్ఎస్**

ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా మహమ్మారి ఎదుర్కొనేందుకు వైద్య విభాగం సైనికుల్లా పనిచేశారు. ఆ సమయంలో జిల్లాలో జెడ్పీ వైస్‌చైర్మన్‌గా ఉన్న కంచర్ల చంద్రశేఖర్‌రావు మాకు ఎన్నో సూచనలు, సలహాలు చేశారు. మాతో పాటు ఉండి వయస్సుతో సంబంధం లేకుండా, అసలు భయమనేది లేకుండా ముందుకొచ్చి మాకు వెన్నుదన్నుగా నిలిచారు. ఆయన ఇచ్చిన సూచనలు, సలహాలు బాగున్నాయి. ఇప్పుడు జెడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో కూడా మంచి సేవలు అందించారు.

**- అందరి సహకారం మరువలేనిది : కంచర్ల చంద్రశేఖవు, జెడ్పీ చైర్మన్**

నేను నాలుగు సంవత్సరాలు జెడ్పీ వైస్ చైర్మన్‌గా, ఎనిమిది నెలలు జెడ్పీ చైర్మన్‌గా పదవులు నిర్వహించాను. ఆ సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు అందించిన సహకారం మరువలేనిది. గత ప్రభుత్వంలో జిల్లా పరిషత్‌లను నిర్వీర్యం చేసింది. నామ మాత్రంగానే మిగిలాయి. మన జిల్లా జాతీయస్థాయిలో రెండు సంవత్సరాలుగా ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. కరోనా సమయంలో పంచాయతీ సిబ్బంది చేసిన సేవలు అమోఘం. 4 సంవత్సరాలు జెడ్పీ వైస్ చైర్మన్‌గా, 8 నెలలు జెడ్పీ చైర్మన్‌గా అధికారుల సహకారం మరువలేనిది. అధికారుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించగలిగాం. పెండింగ్‌లో ఉన్నటువంటి కారుణ్య నియామకాల కింద ఆరుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. నా చేతుల మీదుగా నియామక పత్రాలు అందించడం చాలా సంతోషంగా ఉంది. జెడ్పీ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది. జెడ్పీ కార్యాలయ నిర్మాణానికి కృషి చేశారు. త్వరలోనే భవన నిర్మాణం కూడా జరుగుతుంది. నా పదవీ కాలంలో నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను.

# అర్జీదారుల దరఖాస్తులపై త్వరితగతిన చర్యలు చేపట్టాలి

## వినతుల స్వీకరించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**ఖమ్మం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** అర్జీదారుల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుక సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో అర్జీదారుల నుండి ఆయన వినతులు స్వీకరించి తగుచర్య నిమిత్తం ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన బి.రమణ, భర్త కృష్ణ(లేటు), వెటర్నరీ ఆఫీసు ఖమ్మం నందు ఆఫీసు సబార్డినేటుగా విధులు నిర్వహించి 2021 సంవత్సరంలో రిటైర్‌మెంట్ కావడం జరిగిందని తనకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలు మంజూరు చేయాలని, తనకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలు మంజూరు చేయాలని తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారికి సూచించారు. కొణిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామంకు చెందిన వుప్పెల వెంకటరెడ్డి తనకు సింగరాయపాలెం రెవిన్యూ సర్వేనెం. 180/అ/1లో 0.22 ఎకరాలు, 240/బిలో 2.04,245/అ/1/లో 0.07,288/ఆలో 4.33,243లో 2.21,289/ఆ/2లో 0.39 మొత్తం 11.06ఎకరాల వ్యవసాయ భూమి వారసత్వంగా సంక్రమించి తన హక్కు భుక్తములో పట్టాదారు పాస్‌పుస్తకం ఖాతా నెం.40 కలిగి ఉన్నానని అట్టి భూమిని జులై 2021లో తన భార్య వుప్పెల స్వరూప పేరున దస్తావేజుపై స్వాదీన అగ్రిమెంటు ఇవ్వడం జరిగిందని, అందుకు తన భూమిని కాజేయాలనే నేపంతో ముదిగొండ మండలంకు చెందిన తన బంధువులు అయినటువంటి గాంధీ సంజీవరెడ్డి గ్రామం, పండ్రేగుపల్లి, గాంధీ కృష్ణవేణి, భర్త: సంజీవరెడ్డి, గాంధీ స్పందన తండ్రి:సంజీవరెడ్డి గాంధీ సుచిత్ర తండ్రి: సంజీవరెడ్డి గ్రామము,పండ్రేగుపల్లి ఎరబోలు కృష్ణారెడ్డి, తండ్రి: అచ్చిరెడ్డి గ్రామము, మాదాపురం ఐదుగురు వ్యక్తులు తనను కిడ్నాప్ చేసి చంపుతామని బెదిరించడం జరిగిందని, అట్టి భూమిలో మార్చి 2022న కొణిజర్ల తహశీల్దారు కార్యాలయంలో 10.24ఎకరాల భూమిని గాంధీ సంజీవరెడ్డి పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అట్టి విషయంలో విచారణ జరిపి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయవల్సిందిగా సమర్పించిన దరఖాస్తును పోలీస్ కమీషనర్ ఖమ్మంకు పరిశీలన నిమిత్తం పంపియున్నారు. ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లికి చెందిన నూకల ఉమాదేవి, భర్త: వీరబాబు తాను మీ సేవా కేంద్రంకు తెల్దారుపల్లి గ్రామానికి దరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ గవర్నెస్ సొసైటీ పేరుతో 10వేల రూపాయలు డిడి తీసి, కలెక్టర్ వారి కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని నోటిఫికేషన్ మారినందున గతంలో జారీచేసిన నోటిఫికేషన్ రద్దు చేసి డిడి కట్టిన నగదును తిరిగి ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం కలెక్టరేట్ కార్యాలయపు ఏఓకు సూచించారు. కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామానికి చెందిన డి.ఉపేందర్‌రావు తాను గత జులైలో బ్రౌన్స్‌కాలనీ ఎదురుగా ఉన్న ఇండియన్ పెట్రోల్‌బంక్ నందు పెట్రోల్ పోయించుకోవడం జరిగిందని అట్టి పెట్రోలులో నీరు కలవడం వలన తన ఆటో పాడైపోయిందని, అట్టి పెట్రోల్ బంకు యాజమాన్యంపై చర్యలు తీసుకోగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారికి సూచించారు. ఈ గ్రీవెన్స్‌డే జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లు పదవీకాలం సంతృప్తిగా పనిచేశాం

## ప్రజాప్రతినిధుల వీడ్కోలు సభలో వక్తలు

**రఘునాథపాలెం ఆగస్టు 5, ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా ప్రజాసమస్యలు పరిష్కారదిశగా తమ హయాంలో ఐదేళ్లు పదవీకాలం సంతృప్తిగా పనిచేశామని పలువురు ప్రజాప్రతినిధులు వారివారి మనోభావాలను అభిప్రాయాలను వ్యక్త పరిచారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో మండలాధీశురాలు భూక్యా గౌరిలాలునాయక్, జడ్‌పిటిసి మాళోత్ ప్రియాంకాకు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాప్రతినిధుల వీడ్కోలు సభలో పలువురు వక్తలు మాట్లాడారు. అనంతరం ఎంపిపి, జడ్‌పిటిసితో పాటు మండలంలోని యంపిటిసిలను కూడా శాలువాలతో సత్కరించి ఇక సెలవు వెళ్ళొస్తామంటూ ప్రజాప్రతినిధులకు జరిగిన వీడ్కోలు పురస్కారానికి కృతఘ్నతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిడివో వి. అశోక్‌కుమార్, తాహశీల్దార్ లూథర్‌ప్రాన్సిస్, యంపివో శ్రీనివాసరెడ్డి, పర్యవేక్షకులు షేక్ జానీమియా, దగ్గుల వెంకటరెడ్డి, సీనియర్ సహాయకులు రావూరి రాజశేఖర్ రఘునాథపాలెం మేజర్ పంచాయితీ కార్యదర్శి పావురాల శ్రీనివాస్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పద్మయ్యనాయుడు, చిరంజీవి ,ఆధిత్యరాజు, యంపిటిసీలు యరగొర్ల హనుమంతరావు, తేజావత్ రామి, బాతుల రమణ, మాళోత్ లక్ష్మీ, ధరావత్ జానకీరామ్, ఏనుగ కళింగరెడ్డి,తేజావత్ రాణిమండలంలోని మాజీ సర్పంచ్‌లు అన్ని గ్రామపంచాయితీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం విజయవంతం చేయాలి



## నగర మేయర్ పునుకొల్లు నీరజ

**కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పచ్చదనాన్ని పెంపొందించడానికి స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటగా నగరంలోని 2వ డివిజన్‌లో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలు స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం ర్యాలీతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించేలా ప్రజలు భాగస్వా మ్యం అయ్యి ప్రతి డివిజన్‌లో ఆహ్లాదం కలిగించేలా కృషి చేయాలన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, ఖాజీపూర పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మెప్మా సిబ్బంది ఆశ, అంగన్‌వాడీ, పాఠశాల విద్యార్ధులు పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి ఊరేగింపు విశిష్టతపై ప్రచారం



**కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారీ దివ్య ఆశీస్సులతో సారధినగర్‌లో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల గురించి సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో శ్రీకృష్ణ భగవానుడికి మాత్రమే ఊరేగింపు చేయాలని దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయనను భగవంతుడు అంటారని ప్రచారంలో తెలిపారు. అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని ఊరిలోని వారందరకి ఎరుక పరచుటకుఈ ఊరేగింపు కార్యక్రమం చేయడం జరుగుతుందని పూర్వం శ్రీకృష్ణాష్టమి 11రోజుల పాటు చేసేవారని చివరిగా చవితి రోజున ఊరేగింపు చేసి ముగించేవారని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఖమ్మం కమిటి అధ్యక్షుడు సభ్యులు నాగరాజు, సత్యం, సాంగ్యా, ఉమేష్, సంజయ్, విజయమ్మ, జయలక్ష్మి, సుజాత, మమత,అశ్విని, వినురాధ, దివ్య, భవాని, ఐశ్వర్య, అలేఖ్య పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



# 41వ డివిజన్‌లో స్వచ్ఛదనం - పచ్చదనం

## ప్రారంభించిన కార్పొరేటర్ కర్నాటి కృష్ణ

**కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నగరంలోని 41వ డివిజన్‌లో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ర్యాలీతో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఆర్‌పి మల్లిక అంగన్ వాడి టీచర్స్, స్వప్న, షాహనాజ్, జ్యోతి, ఆశావర్కర్, వెంకట నర్సమ్మ, ఏఎన్ఎం గోపమ్మ, డివిజన్ జవాన్ వెంకటేశ్వర్లు, డివిజన్ శానిటరి వర్కర్, గోరిబి ఫర్జానా, ఉమా,షకీలా తదితరులు పాల్గొన్నారు.

# 51వ డివిజన్‌లో అన్నప్రసాన వేడుకలు

**కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



నగరంలో 51వ డివిజన్ వడ్డెర కాలనీ (కనకదుర్గకాలనీ) అంగన్‌వాడీ నందు అన్నప్రాసన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ శీలంశెట్టి రమావీరభద్రం పాల్గొని పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం జరిపించడం జరిగింది. అదే విధంగా ఖమ్మం రూరల్ రజియా సుల్తానా దంపతులు బీరువాను 15 కుర్చీలను ఉషలక్ష్మి, గ్యాస్‌స్టవ్‌ను అనురాధ, సత్యవతి ప్రీతి, నయోలీల తగు బహుమతులను అంగన్‌వాడీ కేంద్రానికి కార్పొరేటర్ శీలంశెట్టి రమవీరభద్రం ఆధ్వర్యంలో అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్,అంగన్‌వాడీ టీచర్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనటం జరిగింది.

# 43డివిజన్‌లో స్వచ్ఛదనం- పచ్చదనం

**కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 43వ డివిజన్ కార్పొరేటర్ బిజి క్లెమెంట్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలంతా వీధుల్లో, ఇంటిలో శుభ్రం ఉంచుతూ మొక్కలు చెట్లు పెంచుతూ స్వచ్ఛదనాన్ని పచ్చదనాన్ని కాపాడి పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఇటికాల భాస్కర్, జవాన్ శివారెడ్డి, ఆర్‌పిలు వాణి, రోజా, రమణి, అంగన్‌వాడి టీచర్లు, సుల్తానా, శ్రీదేవి, ఆశవర్కర్ రూప,మున్సిపల్ శానిటరి సిబ్బంది, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.




## పినపాకకు సీతారామా నీళ్లు ఇవ్వాలి

**- ఈ నెల 7న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**

**- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సీతారామా ప్రాజెక్టు నీళ్లను పినపాక నియోజకవర్గానికి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇక్కడి నీళ్లను ఎక్కడికో తీసుకెళ్లాలని రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ముందుగా పినపాక నియోజకవర్గానికి నీళ్లను అందించాలని అన్నారు. ఈ నెల 7న సీతారామా ప్రాజెక్టు నీళ్లు పినపాకకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మణుగూరులో ఉదయం 10గంటలకు భారీ ధర్నా కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆత్మీయవీడ్కోలు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జడ్పీటీసీ, ఎంపీటీసీల ఆత్మీయవీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 6న జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుండడంతో ఆత్మీయ సన్మానోత్సవాన్ని నిర్వహించారు. మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, వైస్‌ఎంపీపీ కేవీరావులతో పాటు ఎంపీటీసీ సభ్యులను, కోఆప్షన్ సభ్యునికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. తొలుత 5ఏళ్ల కాలంలో ప్రజాప్రతినిధులుగా వారు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు, గ్రామాల అభివృద్ధి కోసం అందజేసిన సేవలను అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, తహాశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వరరావు, పీఆర్ఏఈ రామారావు, ఏపీఎం అహ్మదుల్లా, అన్నిపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మకు ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



మణుగూరు పట్టణంలోని నేరెళ్లకుంట కట్టపై ఉన్న ముత్యాలమ్మతల్లిని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నివర్గాల ప్రజలు సల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయకట్టు రైతులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన భవననిర్మాణ కార్మికులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి దనసరి సీతక్కను సోమవారం మణుగూరు మండల భవననిర్మాణ కార్మిక సంఘం అద్యక్షులు కందుల శ్రీను ఆధ్వర్యంలో కార్మికులు కలిసి సమస్యలను విన్నవించినట్లు తెలిపారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



మహిళలు ఆర్థికంగా ఎదగాలని సింగరేణి సంస్థ యాజమాన్యం వృత్తివిద్య శిక్షణా కోర్సుల్లో ఉచితశిక్షణ ఇస్తుందని మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి అన్నారు. ఆమె సోమవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు వృత్తివిద్య కోర్సులు టైలరింగ్, మగ్గంవర్క్స్, బ్యూటీషియన్ కోర్సుల్లో ఉచితశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు నిర్వహించిన రాతపరీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి ఉద్యోగుల కుటుంబాల మహిళలతో పాటు పరిసరప్రాంతాల మహిళలకు, యువతకు వృత్తివిద్య కోర్సుల్లో ఉచితంగా శిక్షణనివ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఎంతోమందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు సహకారం అందించే విధంగా వృత్తి విద్యలో శిక్షణనిచ్చి యూనిట్లు ఏర్పాటుచేసుకునే విధంగా వారికి తర్ఫీదునివ్వడం జరుగుతుందన్నారు. తొలుత శిక్షణ పూర్తిచేసుకున్న 5బ్యాచ్‌లకు ఖాదీగ్రామోద్యోగ(హైదరాబాద్) వారిచే రాతపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, సింగరేణిభవన్ ప్రతినిధి శివకుమార్, ఖాదీగ్రామోద్యోగ ప్రతినిధి నరేష్, ఇల్లందు లేడీస్‌క్లబ్ సభ్యులు ఫ్యానీ, లక్ష్మి, జాన్‌వెస్లీ, షాకీర, మారేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు 10శాతం రాయితీపై బస్సుసర్వీసులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



మణుగూరు ఆర్టీసీడిపో ఆధ్వర్యంలో శుభకార్యాలకు, విహార యాత్రలకు, అయ్యప్పస్వాములకు 10శాతం రాయితీపై బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ మణుగూరు డిపోమేనేజర్ -- సోమవారం తెలిపారు. మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం మండలాల ప్రజలకు రాయితీపై బస్సు సర్వీసులు అందించనున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆయా మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## స్వచ్ఛదనం-పచ్ఛదనం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



మణుగూరు పట్టణంలో సోమవారం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పట్టణంలో అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడారు. చెత్తాచెదారాన్ని నిర్మూలించేందుకు ప్రతిఒక్కరు పాటుపడాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే రూ.500 జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు తమ ఇండ్ల పరిసరప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, తహాశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం అహ్మదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సిద్దెల తిరుమలరావుకు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 5 :*



ఎస్సీ వర్గీకరణ కోసం డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో ఢిల్లీస్థాయిలో చేసిన ఉద్యమంలో పాల్గొన్న మాదిగజేఏసీ రాష్ట్రప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావును సోమవారం ఘనంగా సన్మానించారు. మణుగూరు హనుమాన్ ఫంక్షన్‌హాలు నందు మాదిగజేఏసీ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి వెంకటరమణ, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగ జోగారావు, సుంకరపల్లి నాగరాజు, శనగారపు కుమారస్వామి, అశోక్‌కుమార్, లింగంపల్లి రమేష్, వేణు, నైనారపు నాగేశ్వరరావు, యాదగిరి, సతీష్, వెంకటేష్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా గంజాయిని నిర్మూలిద్దాం

**కరకగూడెం ఎస్ఐ రాజేందర్**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ప్రజల జీవితాలను నాశనం చేసే గంజాయి ఇతర మత్తు పదార్థాలను కలిసికట్టుగా నిర్మూలిద్దామని కరకగూడెం ఎస్ఐ ఏ రాజేందర్ అన్నారు.స్థానిక పోలీసుల ఆద్వర్యంలో సోమవారం మండలంలోని ఆటోలకు,ప్రధాన సెంటర్లో,పలు దుకాణాల వద్ద గంజాయిని నిర్మూలిద్దాం అనే వాల్‌పోస్టర్లు అంటించారు. ఈ సందర్భంగా ఎస్ఐమాట్లాడుతూ.. గంజాయిని రూపుమాపుదామని,అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు.మత్తు పదార్థాలను సేవించడంవల్ల కలిగే ఆనారోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమబంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.గంజాయిని రావాణా చేసిన, విక్రయించినా,సేవించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు..

## యథేచ్ఛగా గుట్కా విక్రయాలు

**నిషేధం ఉన్న అమలుకు నోచుకోని వైనం**

**నామ మాత్రంగా దాడులు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలో గుట్కా,ఖైనీ విక్రయాలు యథేచ్ఛగా సాగుతన్నాయి.వాటి విక్రయాలపై నిషేదం ఉన్నప్పటికీ పలువురు వ్యాపారులు ఆ నిబంధనలను తుంగలో తొక్కారు.మండలంలో నిషేధిత గుట్కా వ్యాపారం గుట్టుగా సాగుతున్నది.వాటి అమ్మకాలపై నిషేదం ఉన్నప్పటికీ అమలు కావటం లేదు.కరకగూడెం మండల వ్యాప్తంగా గుట్కా ప్యాకెట్లు దుకాణాల్లో యథేచ్ఛగా దొరుకుతున్నాయి.గుట్కా వ్యసనానికి యువత బలవుతున్నది.కూలి పనిచేసుకునే వారు కార్మికులు వీటి భారీన పడుతున్నారు.గుట్కా ప్యాకెట్ అక్రమ వ్యాపారస్తులు మోటర్ సైకిల్‌పై తీసుకువచ్చి వ్యాపారులకు ఇచ్చి వెళుతున్నారు.వారు రహాస్యంగా ఉంచి గుట్కా ప్రియులకు విక్రయిస్తున్నారు. వీటిని నమలటం వల్ల నోటి క్యాన్సర్,లివర్ సంబందిత వ్యాధులు తలెత్తుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.గతంలో దాడులు చేసి గుట్కా ప్యాకెట్లను స్వాదీనం చేసుకొని నిషేదిత గుట్కాను అమ్మవద్దని పోలీసులు హెచ్చరికలు చేయడంతో కొంతమేర తగ్గి నట్లు కనిపించినా గత కొంత కాలంగా వ్యాపారాలు జోరుగా సాగుతన్నాయి.

**గుట్కాలు ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తాయి.**

గుట్కా వ్యసనం ప్రజల్ని,యువత ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.గుట్కాలు నమలటం వల్ల నోరు పూర్తిగా పూచి ఆహార పదార్థాలు రుచి తెలియక తిండి తగ్గిస్తారు.నోటి క్యాన్సర్,కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాధం ఉంది.గుట్కా వ్యసన పరుల జీవిత ప్రమాణం తగ్గే అవకాశం ఉంది.గుట్కాలకు దూరంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారు..డాక్టర్ కారం మధు వైద్యాధికారి కరకగూడెం.



# ప్రజాప్రతినిధులకు సన్మానం

*తల్లాడ, ఆగస్టు 05, ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి, ఎంపిటిసిలు బాధ్యతలు స్వీకరించి ఐదేళ్ళు పూర్తైన నేపథ్యంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి దొడ్డా శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు హాజరై తమకు ఇంత కాలం సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలపగా పాలకవర్గం కూడా అధికారులతో సమన్వయంతో ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి దిరిశాల ప్రమీల, ఎంపిపి దొడ్డా శ్రీను, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎంపిటిసిలు కొండపల్లి



ప్రభాకర్‌రావు, దగ్గుల రఘుపతిరెడ్డి, పీఆర్ ఎఈ అశోక్, ఏఓ ఎండి. తాజుద్దీన్, ట్రాన్స్‌కో, ఇరిగేషన్ ఎఈలు రాజేష్, ఎం. అశోక్, ఎస్‌కె. ఆషా, డాక్టర్ రత్న మనోహర్, సూపరెండెంట్ వాణి, సీనియర్ అసిస్టెంట్ మధుకర్‌రెడ్డి, ఏపిఓ కోటయ్య, మోహన్, అన్నెం కళావతి, షేక్ ఈసుబ్, రుద్రాక్ష బ్రహ్మం, చల్లా తిరుమలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీకి ఘన సన్మానం

*కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

ామేపల్లి ఎంపీపీ బానోత్ సునీత రాందాస్ నాయక్,వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీరాజు నాయక్, మండల పరిధిలోని ఎంపీటీసీలు, కో ఆప్షన్ మెంబర్, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్‌లకు సోమవారం శాలువా కప్ప పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు.జ్ఞాపికను అందజేశారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగింపు రోజును పురస్కరించుకొని వారిని ఎంపీడీవో జి.రవీందర్, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, మండల స్పెషలాఫీసర్ రవిబాబు, ఎంపీవో ప్రభాకర్‌రెడ్డి, ఏవో బి.తారాదేవి, ఏపీఎం కట్టా సురేంద్రబాబు, మిషన్ భగీరథ ఏఈఈ బి.సతీస్, ఐబీ ఏఈఈ డి.రమేష్, ఐసీడీఎస్ సీడీపీవో ఎన్.దయామణి,



సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, లక్ష్మీ, కృష్ణకుమారి, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు ఘనంగా సత్కరించి వారి సేవనలు కొనియాడారు.ప్రజా ప్రతినిధులు తమ తమ పదవులను బాధ్యతగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.వారి సేవలు అభినందనీయమని కొనియాడారు.ప్రజా ప్రతినిధులు కూడా ఈ సందర్భంగా రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిని ఘనంగా సత్కరించి వారి సహకారం, తోడ్పాటును ప్రశంసించారు.ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, గుగులోతు గబ్రునాయక్, ఏపూరి హేమమాలిని, సునీత తదితరులు ప్రజావాణిని మండల సర్వసభ్య సమావేశాల్లో ఎలుగెత్తి చాటి చెప్పడం తద్వారా ఆయా సమస్యల పరిష్కారానికి ఎనలేని విధంగా సేవలందించారని అన్నారు.పండుగ వాతావరణంలో కోలాహాలంగా నిర్వహించిన ఈఆత్మీయ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు, ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఎంపీటీసీలు మాలోత్ శంకర్‌నాయక్, మల్లెంపాటి నర్సింహారావు, కీసర మంజుల, మండల పరిషత్ సూపరిండెంట్ టీ.నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు, బానోత్ రాందాస్ నాయక్, అజ్మీర రాజునాయక్, ఏఈవో శ్రీకన్య, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, సీనియర్ జర్నలిస్టు కోటగిరి రాము, బి.అనురాధ, కన్నమాల రాంబాబు, మేదర శ్రీనివాసరావు, చిప్పలపల్లి పుల్లయ్య, అజ్మీర కుమార్,గట్టికొప్పుల నారాయణరెడ్డి,మాలోత్ రాంచందర్,భూక్యా శ్రీరాములు,జాలె శ్రీనుయాదవ్ తదితరులు పాల్గొని పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు.







## వెంకటనారాయణరెడ్డి మృతి తీరని లోటు

*కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పుల్లూరు బుగ్గవాగు ఆయకట్టు కమిటీ చైర్మన్ గింజల వెంకటనారాయణరెడ్డి మృతి తీరని లోటని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు, ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాం నాయక్ అన్నారు. సోమవారం నిర్వహించిన వెంకటనారాయణరెడ్డి సంతాప సభలో వారు పాల్గొని ప్రసంగించారు. వెంకటనారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అధైర్య పడవద్దని అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బి.అనురాధ, నల్లమోతు వెంకటనర్సయ్య, వల్లభనేని అశోక్,నూకల రమేష్,మాలోత్ బావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, ఆలోత్ మోహన్, సింగం వెకన్న, వరికోళ్ళు సైదులు , ఎంపీటీసీ శంకర్‌నాయక్, చామంతుల విశ్వనాథం, తోటకూరి శ్రీనివాసరావు,ఆలోత్ శివ,బోడ రాజేష్,గుగులోత్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం-పచ్ఛదనంపై భారీ ర్యాలీ

*కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

కామేపల్లిలో స్వచ్చదనం-పచ్చదనం పై సోమవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు,ఉద్యోగులు, గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు .స్వచ్చదనం-పచ్చదనం వలన కలిగే ప్రయోజనాలను చాటుతూ గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, ఎంపీపీ బానోత్ సునీతరాందాస్ నాయక్, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ రాజునాయక్, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్‌లు ప్రారంభించారు. స్వచ్ఛదనం పాటించటం వలన ఆరోగ్యంగా ఉండి అభివృద్ధి పథంలో పయనించవచ్చునన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రైతులతో పొలం బాట కార్యక్రమం



*తల్లాడ, ఆగస్టు 05, ప్రభాతవార్త*

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తల్లాడలో కేతినేని థియేటర్ వెనుక వైపు ఉన్న వ్యవసాయ భూముల్లో రైతులతో సోమవారం పొలం బాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏడిఏ షేక్ ఖాదర్‌బాబా మాట్లాడుతూ రైతులకు సంబంధించి వ్యవసాయ విద్యుత్ లైన్‌లో వంగిన స్థంభాలు కానీ, పాడైన పోల్స్ కాని, లూజు లైన్లు గాని ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులు మోటారుకు కెపాసిటర్లు బిగించుకోవడం ద్వారా మోటార్ కాలిపోకుండా, ట్రాన్స్‌ఫార్మర్ మీద కూడా భారం పడకుండా ఉంటుందని, అలాగే రైతులు నాణ్యమైన ఐఎస్ఐ పంపు సెట్లు, సర్వీస్ వైర్లు, ఫీజులు వాడుతూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. అలాగే రైతులు కూడా స్పందించి కెపాసిటర్లు వారి మోటార్లకు బిగించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏడిఈ ఖాదర్‌బాబా, ఏఈ రాజేష్, సిబ్బంది, పాల్గొన్నారు.

## తల్లాడలో స్వచ్ఛదనం - పచ్ఛదనం ర్యాలీ



*తల్లాడ, ఆగస్టు 05, ప్రభాతవార్త*

స్వచ్ఛదనం - పచ్చదనంపై మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం ర్యాలి నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నుండి ర్యాలీ ప్రారంభం కాగా రింగు రోడ్డు, బస్టాండ్ గుండా పాఠశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, తల్లాడ పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చని గుర్తు చేశారు. రహదారులతో పాటు రోడ్ల వెంట గుంతల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, నీటి తొట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖాళీ ప్రదేశాల్లో పిచ్చిచెట్లు పెరగకుండా చూసుకోవాలని, ఒక వేళ పిచ్చి చెట్లు మందులు పిచికారి చేయాలని, లేనట్లయితే దోమలు వ్యాప్తి చెంది అనారోగ్యం పాలవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దగ్గుల కమలాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వరరరావు, నాయకులు దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, రాయల నరసింహారావు, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి...

*కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం వజ్జా రామారావు అధ్యక్షతన సోమవారం కామేపల్లిలో నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ... ఈనెల 9న నిర్వహిస్తున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కామేపల్లి,ఏన్కూరు, సింగరేణి, సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాలని నిర్ణయించారు.కామేపల్లి క్లాస్ రోడ్డులో తొలుత జెండాను ఆవిష్కరించారు.ఈసమావేశంలో సంఘం జిల్లా నాయకులు కరపటి సీతారామయ్య, జిల్లా నాయకులు కిన్నెర రామచంద్రయ్య, గంగరాజు, ఎట్టి రాములు, ముఖేష్, జారే గోపయ్య, దుగ్గి నాగేంద్రబాబు, అనంత రాములు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పారిశుద్ధ్యానికి పచ్చజెండా.!!స్కావెంజర్‌ల నియామకానికి జీవో విడుదల

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
కలం పట్టాల్సిన విద్యార్థులు, పాఠశాల ఆవరణాన్ని, మరుగుదొడ్లని శుభ్రం చేస్తున్న అనిశ్చిత పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిషితంగా పరిశీలించి నిర్ణయాత్మకమైన ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో కీలకంగా పరిగణించబడే పరిసరాల పరిశుభ్రత, పచ్ఛదనంను పర్యవేక్షించే బాధ్యత మరుగుదొడ్ల సంరక్షణ వంటి కీలక అంశాలను విద్యాశాఖ పరిగణలోకి తీసుకొని అలాంటి పనులు విద్యార్థులతో చేయించకుండా ప్రభుత్వ వ్యక్తుల నియామకానికి అధికారులు గత కొంత కాలంగా ప్రయోగాలు చేస్తూ ఉన్నారు. ఈ సమస్యను గుర్తెరిగిన ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో పారిశుద్ధ్య పనులను సంక్రమంగా నిర్వహించేందుకు స్కావెంజర్‌ల నియామకానికి శ్రీకారం చుడుతూ దానికి అనుగుణంగా నియమ నిబంధనలు ప్రభుత్వ ప్రణాళికలకు అనుసంధానంగా జీవో నెంబర్ 21ను జూలై నెల 30వ తేదీన అధికారికంగా విడుదల చేశారు. దీని ప్రకారం పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా అనగా 1 నుండి 30 వరకూ 10 నెలల కాలానికి రూ.3వేలు, అదే విధంగా 31 నుండి 100 వరకూ రూ.6వేలు, 101 నుండి 250 వరకూ రూ.8వేలు, 250 నుండి 500ల వరకూ రూ.12వేలు, 501 నుండి 750 వరకూ రూ.15వేలు, 750 కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే రూ.20వేల చొప్పున ప్రతీ పాఠశాలకు మంజూరి చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ప్రకటించిన ఈ నిధులు పాఠశాలల ఖాతాలో నేరుగా జమ అవుతాయని కావున తక్షణమే విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి వ్యక్తులను నియమించుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో వందలాది మందికి జీవనోపాధితో పాటు పాఠశాలల్లో అవస్థలు పడుతున్న విద్యార్థులకు శుభ సమాచారమని చెప్పక తప్పదు.

## స్వచ్ఛదనం... పచ్చదనం మనందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్ఛదనం 5వ తేదీ నుంచి9వ తేదీ వరకు ఐదు రోజుల పాగు జరిగే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని 6వ వార్డు రామవరంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని ప్రారంభించారు. ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్ఛదనంతో అన్ని గ్రామాలు, అన్ని పట్టణాలు రూపొందించాలంటే ముందుగా ప్రజలందరూ తమవంతుగా పూర్తి బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అట్టి అవగాహన ప్రజలందిలో కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ పిలుపు మేరకు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్న వార్డు ప్రజలను అభినందించారు. చాలా రోజుల నుంచి పిచ్చి మొక్కలతో నిండి ఉన్న ఖాళీ ప్రదేశాన్ని స్వయంగా కలెక్టర్, చైర్‌పర్సన్, కమిషనర్ శేషాంజన్ స్వామి, మేనేజర్ ప్రసాద్ రవిబాబు, డీఈ రవికుమార్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అర్జున్‌రావు, సింగరేని ఏజీఎం రామకృష్ణలు శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ సీఐ రమేష్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, జవాన్ రాజేష్, సింగరేణి సూపర్‌వైజర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీమంత్రి కోనేరు వర్ధంతి వేడుకలు



**కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం నియోజకవరనంలో సుధీర్ఘకాలం రాజకీయాల్లో ఉంటూ మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఎన్టీఆర్ క్యాబినేట్‌లో మంత్రిగా పనిచేసిన కోనేరు నాగేశ్వరరావు 8వ వర్ధంతి వేడుకలను కొత్తగూడెంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించారు. కోనేరు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నీతి నిజాయితీగా ఉంటూ మొదటి నుంచి చివరి వరకు ఒక్కటే పార్టీలో కొనసాగి విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి కోనేరు నాగేశ్వరరావు అని అభిమానులు కొనియాడారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి కోనేరుతోనే ప్రారంభమైనందని అన్నారు. ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు కోనేరు సత్యనారాయణ, కోనేరు పూర్ణచందర్‌రావు, స్థానిక నేతలు మసూద్, రావి రాంబాబు, గుగులోత్ కృష్ణ, ఆవల శ్రీనివాస్ యాదవ్, స్మార్ట్ శ్రీను, దండోరా శ్రీను, పొన్నకంటి సంజీవరావులు పాల్గొన్నారు.



## ప్రత్యేక అవసరాల విద్యార్థులకు వైద్య పరీక్షలు



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో సోమవారం ఫిజియోథెరఫీ శిబిరం నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ డాక్టర కుమారి ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల ఆవాసాల ప్రాంతాల్లో గల ప్రత్యేక అవసరాల గల చిన్నారులకు ఫిజియోథెరఫీ చేసి తల్లిదండ్రులకు సూచనలు, సలహాలు అందజేశారు. ఇక్కడ చేసుకున్న అంశాలను ఇంటివద్ద సాధన చేయడం ద్వారా మంచి పలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌టి, సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు రూ.18వేల వేతనం ఇవ్వాలి



**దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.18వేల వేతనం ఇవ్వాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం దమ్మపేటలో ఎఐటియుసి అనుబంధ గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశం బసవయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బెజవాడ రాము, సంకుపాక ధర్మ, యార్లగడ్డ మణికంఠలు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల వేతనాల కోసం 34 రోజులు సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పంచాయతీ కార్మికులకు రూ.18వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్మికుల నూతన కమిటీని ఎన్నుకోగా అధ్యక్షుడిగ గొర్రెపాటి బసవయ్య, ఉపాధ్యక్షుడిగా పింకు ప్రభాకర్, కార్యదర్శిగా మహేష్, ఉదయ్ కుమార్‌లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి

**కొత్తగూడెం, ఆగస్టు 5 - ప్రభాతవార్త:**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించి 1969 ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ఆగస్టు 5న జరిగిన పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన రాంచందర్, ఎండీ దస్తగిరి సంతాప సభ సందర్భంగా సోమవారం బస్టాండ్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నాటి ఉద్యమకారులతో కలిసి నివాళులర్పించారు. వివక్షతకు గురవుతున్న తెలంగాణలో 1969లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే 2009లో తారాస్థాయిలో ప్రారంభమైన ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు. నాడు ఉద్యమంలేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదన్నారు. ఉద్యమానికి బీజం పోసిన నాటి ఉద్యమకారులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, గొల్లపల్లి దయానందరావు, మాథ్యూస్, కందుకూరి మదనయ్య, కూచన కృష్ణారావు, కృష్ణార్జున్‌రావు, అబ్బు రాజయ్యలు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## విశ్వవిద్యాలయం పేరు మార్పుపై ఆర్యవైశ్యుల నిరసన



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 05 , ప్రభాతవార్త**
ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం పేరును మార్చి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని మండల ఆర్యవైశ్య సంఘం ఖండించింది. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దోసపాటి శంకరరావు మాట్లాడుతూఒకరికి సముచిత స్థానం కల్పించాలనే ఆలోచనతో మరొకరిని అవమానించేలా ప్రవర్తించటం సరికాదని,భాషా సంయుక్తరాష్ట్రాల ఏర్పాటు కోసం, ముఖ్యంగా తెలుగు మాట్లాడేవారి ప్రత్యేక రాష్ట్ర సాధనకోసంఆమరణ నిరాహార దీక్షచేసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భవిష్యత్తు తరాలు గుర్తుంచుకునేలా ఆ మహానీయునిపేరుని విశ్వవిద్యాలయానికి పెట్టుకుని గౌరవించుకుంటున్నామని, సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణాకు అందించిన సేవలు చిరస్మరణీయమని, కానీ వారిని గౌరవించే క్రమంలో మరొకరి పేరు తొలగించటంభావ్యం కాదన్నారు. ఏదైనా కొత్త ప్రాజెక్టుకు ప్రతాపరెడ్డి పేరును పెట్టి వారిని గౌరవించాలని ఈ సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాఆర్యవైశ్య సంఘం నాయకులు వనమా గాంధీ, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు దారా ప్రవీణ్,వనమా శ్రీను, గోళ్ళ పుల్లారావు, వరప్రసాద్, గుప్తా, రవి, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా స్వచ్ఛదనం - పచ్ఛదనం



**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 05 , ప్రభాతవార్త**
తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛదనం - పచ్ఛదనం కార్యక్రమం సోమవారం మండల వ్యాప్తంగా పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రార ంభించారు. గ్రామాలలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకంపై అధికారులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలలో శ్రమదానం నిర్వహించి పరిసరాలను శుభ్రపరిచి మొక్కలు నాటారు. పాఠశాలల్లో విద్యార్థులకు పారిశుద్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించిబహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలలో తహాశీల్దార్ జగదీశ్వరప్రసాద్, ఎంపిడిఓ మహాలక్ష్మి, రెవెన్యూ,పంచాయతీ సిబ్బంది, పలువురు ప్రజా ప్రతినిధులు, ఆశాలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## ప్రతీ వాగ్దానం అమలు చేయాలి

**దమ్మపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతీ వాగ్దానం అమలు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాఉడూత రైతాంగ రుణమాఫీ విషయంలో ఎటువంటి నిబంధనలు, కొర్రీలు లేకుండా బ్యాంకులలో అప్పు తీసుకున్న ప్రతీ రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో మోరంపూడి శ్రీనివాసరావు, యంద్రాతి అప్పారావు, దొడ్డ లక్ష్మినారాయణ, పిల్లి నాయుడు, కేశవరావు, నానారావు, శోభన్‌బాబు, పోలమ్మ, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలే మా ప్రాణం...



### ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**కారేపలి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

పదవి గడువు ముగిసిందని ఆందోళన చెందవద్దు... ప్రజలే మా ప్రాణం ప్రజా ఆశీర్వాదం ఉన్నన్ని రోజులు ప్రజల్లోనే ఉంటామని శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సోమవారం పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో పాలకవర్గ పదవి వీడ్కోలు సన్మానం ఇన్చార్జి ఎంపీడీవో రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. శాసనభ్యులు జడ్పీటీసీ వాంకుడోత్ జగన్నాయక్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పెదపోయిన ఉమాశంకర్, దారాంత్ పాండ్యా నాయక్, ఇమ్మడి రమాదేవి, ఆలోత్ ఈశ్వరి, శివరాత్రి పార్వతి, భాగం రూప నాగేశ్వరరావు, బానోతు రమేష్, జడల వసంత, భూక్యా పార్వతి, మూడు జ్యోతి, మోహన్, వడ్డే అజయ్బాబు, భూక్యా సోనీ, బానోత్ రమేష్, ధరంసోత్ శంకర్, కో ఆప్షన్ ఎండి అనీఫ్‌నలు ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కరిస్తారు. ప్రజల హృదయాల్లో చిరస్దాయిగా నిలుస్తారన్నారు. గెలిచినా... ఓడినా ప్రజాక్షేత్రంలో నిలిచిన వ్యక్తిని ప్రజలు గుర్తించుకొని తమ నాయకుడిగా ఎన్నుకుంటారన్నారు. పదవి ఉన్నా లేకపోయినా ఒకే రకంగా వ్యవహరిస్తూ నడుచుకున్న వారికి విజయం దానంతట అదే వస్తుందని తెలిపారు. ఈ నెల 15న వైరాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. సింగరేణి మండలానికి సంబ:దించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీపీ మాలోత్ శకుంతల మాట్లాడుతూ... భావోద్వేగానికి లోనై కన్నీరు పెట్టారు. చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చిన ప్రజలు ఆదరించి మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ చొరవతో ఎంపీపీ అయినట్లు తెలిపారు. ఏజన్సీ ప్రాంతమైన తవిసబోడులో ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పూర్తి కావడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. నా పదవి కాలంలో మండల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందజేశానని తనకు సహకరించిన రాజకీయ పార్టీలకు శాఖ కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు మీడియా సోదరులు సహకారంతో తన బాద్యతలను నిర్వర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంపత్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తిరుపతిరావు, బానోత్ రామ్మూర్తి, దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడు ఐలయ్య, అనీఫన, మేదర వీరప్రతాప్, టోనీ, కడియాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### స్వచదనం... పచ్చదనంలో... ప్రజలు భాగస్వాములు కావాలి...



**కారేపలి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

స్వచ్ఛదనం... పచ్చదనంలో ప్రజలు భాగస్వాములు కావాలని మండల పంచాయితీ కార్యదర్శి భూక్యా తిలక్‌కిషోర్ సోమవారం పేర్కొన్నారు. కారేపల్లిలో పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. పచ్చదనం పరిసరాల పారిశుభ్రత్రపై నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. పారిశుద్ద్యం, మొక్కల పెంపకం, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలు వంటి అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతిగృహాలు, బస్ స్టాపుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు జరుపుతారు. ప్రతి ఇంటికి మునగ, కరివేపాకు, వేప, మామిడి, ఉసిరి, నేరేడు, చింత, ధానిమ్మ వంటి పళ్ళు ఔషద గుణాలున్న మొక్కలను పంపిణీ చేసి స్వచ్ఛదనం పచ్చదనం ఆవశ్యకతను వివరిస్తారని పేర్కొన్నారు.

## దళిత మహిళలపై పోలీస్ చర్య అమానుషం

**కారేపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

హైదరాబాదులోని షాద్‌నగర్‌లో దళిత మహిళలపై పోలీసులు చేపట్టిన చర్య అమానుషమని, బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని సింగరేణి మండలం దళిత కాంగ్రెస్ నాయకురాలు పప్పుల నిర్మల సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... దొంగతనం చేశారనే నెపంతో ఆధారాలు లేకుండా మహిళ అని చూడకుండా మహిళతో పాటు కుటుంబ సభ్యులను పోలీసులు చిత్రహింసలకు గురి చేయడం పోలీసు వ్యవస్థకు మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు. రక్షణ కల్పించాల్సి న పోలీసులే విచక్షణ రహితంగా తమ ఖాకి బలంతో కొడుతుంటే నిచ్చేష్టులైన కుటుంబ సభ్యుల రోధన కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. కేవలం కంటి తుడుపు చర్యగా ప్రభుత్వం సిఐని సస్పెండ్ చేసిందని, ఇది సరైన పద్దతి కాదని, ఈ ఘటనలో బాధ్యులైన ప్రతి ఒక్కరిని ఉద్యోగం నుంచి తొలగించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి న పోలీసులు ఇలా చట్టాలు ఉల్లంఘనకు పాల్పడితే సామాన్య ప్రజలు ఏ విధంగా జీవనం సాగించాలన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సుమోట్‌గా చేసిన తీసుకొని బాధ్యులందరినీ శిక్షించాలన్నారు.

## ప్రజా ప్రతినిధులకు మైనార్టీ నాయకుల ఘన సన్మానం



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పలు ప్రాంతాలలో ప్రజా ప్రతినిధులుగా పని చేసిన మాజీ ప్రజా ప్రతినిధులను సోమవారం జిల్లా మైనార్టీ సంఘం నాయకులు ఎస్కె గౌసుద్దీన్‌ను సన్మానించారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననన్నలు పొందిన ప్రజా ప్రతినిదులను ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు మైనార్టీ నాయకులు గౌసుద్దీన్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాము పనిచేసిన వివిధ ప్రాంతాల అభివృదిదన సంక్షేమ పాలనపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఖలీయుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామారావు జన్మదిన వేడుకలు

**పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వంగా ముత్యాల బంజర్ రింగ్ సెంటర్ నందు సోమవారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు సోమరాజు సీతారామారావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 15న వైరాలో రైతు పండుగ

### పట్టాలేని రైతుల సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్తా



**కారేపలి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

కేసీఆర్ 10ఏండ్ల కాలంలో విడతల వారి రుణమాఫీ అంటూ రైతు నెత్తిన మోయలేని అప్పు పెట్టారని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సోమవారం పేర్కొన్నారు. కారేపల్లిలోని వైవ్ఎన్ గార్డెన్‌లో రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు చెల్లింపు చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆగస్టు 15న వైరాలో రైతు పండుగ జరగబోతుందన్నారు. రూ. 2లోలు రుణమాఫీని సీఎం రేవంత్‌రెడ్డి వైరాలో లాంచనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. భూమి పట్టా లేని రైతులకు రుణమాఫీ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చి న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా నియోజకవర్గంలో సాగు సమస్యకు శాశ్వత పరిష్కారం రానుందన్నారు. ఎమ్మెల్యేను సొసైటీ పాలకవర్గం సన్మానించింది. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్ష/లు దారావత్ మంగీలాల్, పాలకవర్గ సభ్/యులు అడ్డగొడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాసు, ఎల్లంకి పాప, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, దారావత్ వినోద్, గుగులోత్ భీముడు, కడియాల సుధాకర్, వాంకుడోత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

**పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త**



లయన్స్ క్లబ్ ఆఫ్ సప్తపది వియం. బంజర్ ఆధ్వర్యంలో క్లబ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ ఎస్. అనంత్, లయన్ నేరేటి బాబురావు జన్మదినం సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో పెనుబల్లి ఎస్సీ కాలనీ 3వ అంగన్‌వాడీ కేంద్రం కి సీలింగ్ ఫ్యాన్‌ని వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ లయన్ ఎస్‌కె. అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ లయన్ శ్రీధరాల సుబ్బారావు, ట్రెజరర్ లయన్ కారుమంచి ఆనంద్, లయన్ నాళ్ళ జయరాం, లయన్ పోట్రు వెంకటేశ్వరరావు, లయన్ సుంకర సత్యనారాయణ, లయన్ కొమ్మినేని సత్యనారాయణ, కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపీఎస్ విధానాన్ని తీసుకురావాలి...



**కారేపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

సీపీఎస్ విదానాన్ని రద్దు చేపి ఓపీఎస్ విధానాన్ని తీసుకురావాలని, అంగన్వాడీలను ప్లే స్కూల్స్‌గా 3వ తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాధన సరైంది కాదని వెంటనే సదరు ఆలోచనలను విరమించుకోవాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని సోమవారం డిమాండ్ చేశారు. విశ్వనాధపల్లి, గాదెపాడు, మాణి క్యారం, ఏహెచ్‌ఎస్, రేలకాయలపల్లి, బాజుమల్లాయిగూడెం పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు నిర్వహించారు. కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని, అంగన్వాడీలు పూర్వ ప్రాథమకి పాటశాలలుగా తల్లిదండ్రులు గుర్తించడం లేదు. కాబట్టి 1వ తరగతి నుండి 3వ తరగతి వరకు అంగన్వాడీలకు అప్పగించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూసివేతకే దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 317 జీవోలో నష్టపోయిన వారికి న్యాయం చేయాలని, ఆర్దిక శాఖ అనుమతి పొంది ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే క్లీయర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కేవీ కృష్ణారావు, బి మంగీలాల్, కోశాధికారి ఎం నాగేశ్వరరావు, పి అప్పారావులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులకు సన్మానం

**కారేపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త :**

మండల ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవి కాలం ముగిసిన సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మానంలో జీవన్‌లాల్ యువసేన నాయకులు అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీవన్‌లాల్ యువసేన నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ నరేష్, భూక్య రాంకిషోర్ నాయక్, బానోత్ రమేష్, శివరాత్రి పార్వతి, ధరంసోత్ శంకర్, మూడ్ జ్యోతి, ఆలోత్ ఈశ్వరిబాయి, ధరవత్ అచ్చమ్మ, భూక్యా సోని, భూక్యా పార్వతి, జడల వసంత, కో ఆప్షన్ ఎండి హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపిపి, జట్పీటిసి, ఎంపిటిసిలకు సన్మానం





పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త

పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పెనుబల్లి మండల ఎంపిపి, జట్పీటిసి, ఎంపిటిసిల సన్మాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షురాలు లక్కినేని అలేఖ్యను, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావును, మండల పరిధిలోని 15 మంది ఎంపిటిసిలను పూలమాలలు, శాలువాలతో సన్మానించి మెమోంటోలను బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన సన్మానోత్సవ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని అలేఖ్య మాట్లాడుతూ ప్రజలకు మాకు ఇచ్చిన ఐదు సంవత్సరాల పదవీ కాలాన్ని మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశామని, మా పదవీ కాలంలో గత 50 ఏళ్ళుగా పరిష్కారం కాని ఎన్నో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించే అవకాశం మాకు దక్కడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఐదు సంవత్సరాల పదవీ కాలం నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం ప్రజలకు సేవ చేయడం మా బాధ్యతగా స్వీకరించామన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు అవకాశమిస్తే ఇంత కంటే మెరుగ్గా సేవలందించడానికి మేము సిద్ధం అన్నారు. అధికారులు కేవలం ప్రజాప్రతినిధుల మాటలే వినకుండా సామాన్యులకు సైతం అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవలందించాలని అధికారులనుద్దేశించి అన్నారు. జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు మాట్లాడుతూ పెనుబల్లి మండలంలో ప్రజాప్రతినిధిగా పలు మార్లు ఎన్నికైనప్పటికీ ఈ ఐదు సంవత్సరాల పదవీ కాలం శాశ్వతంగా గుర్తుండిపోయేలా గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం మాకు చాలా గర్వంగా ఉందన్నారు. మా పదవీ కాలంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాకు అండగా ఉండటం మా అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నరుకుళ్ళ కస్తూరి, ఎంపిటిసి సభ్యులు కనగాల సురేష్‌బాబు, పోతురాజు కృష్ణారావు, రావూరి రత్నకుమారి, బెల్లంకొండ హైమావతి, కాకాటి నిర్మల భారతి, టీపి లక్ష్మీకాంతమ్మ, చెలికాని జ్యోతి, పద్దం వెంకట రమణ, నారమళ్ళ లక్ష్మీబాబు, ఎంపిఓ, సెక్రటరీలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఏపిఓ నాగ పుల్లారావు, కల్లూరు ఎఎంసి మాజీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, కనగాల వెంకటరావు, కారాయిగూడెం సొసైటి అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, శీలం నాగిరెడ్డి, భుక్య ప్రసాద్, భుక్య తావూనాయక్, గోళ్ళ చెన్నారావు, దొడ్డపనేని శ్రీదేవి, గాయం వెంకటేశ్వరరావు, తడికమళ్ళ భారతి, యలమర్తి శ్రీనివాసరావు, కోమటి ప్రసాద్, చెలికాని నీలాద్రిబాబు, రాయపూడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో స్వచ్ఛదనం -పచ్చదనంపై ర్యాలీ





సత్తుపల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 5 నుండి 9 వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో అన్ని శాఖల అధికారులు ర్యాలీ నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలోని వేంసూరు, సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ మండలాల్లో అధికారులు, అనధికారులు ఆయా మండలాల్లోని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ ర్యాలిని పెద్ద ఎత్తున నిర్వహించి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఖాళీ స్థలాల్లో పలు రకాల పండ్ల జాతి చెట్లను నాటడం జరిగింది. సత్తుపల్లిలోని మున్సిపాలిటీ కార్యాలయం నుండి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా మట్టా దయానంద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సిఐ టి. కిరణ్, రేంజర్ స్నేహలతల ఆధ్వర్యంలో స్వచ్ఛదనం -పచ్చదనంపై ప్రధాన వీధుల గుండా వేంసూరు రోడ్డులోని అర్బన్ పార్కు వరకు ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో మొక్కలు పెంచండి, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి, ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఈ ర్యాలీలో విద్యార్థినీ, విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం అర్బన్ పార్కు సమీపంలో వివిధ రకాల పండ్ల మొక్కలు, మారు జాతి మొక్కలను అధికారులు , ప్రజా ప్రతినిధులు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, మండపాటి పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, పసుమర్తి చంద్రరావు, పింగళి శామ్యూల్, దొడ్డా శ్రీనివాసరావు, ఎండి కమల్‌పాషా, అటవీ అభివృద్ధి ప్లాంటేషన్ మేనేజర్ సైదా నాయక్, అటవీశాఖ మరియు ఎఫ్‌డిసి సిబ్బంది, అధికారులు, అనధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐడిసి చైర్మన్ మువ్వాను సన్మానించిన డా. మట్టా



సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:

రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మువ్వా విజయ్‌బాబు సత్తుపల్లికి సోమవారం వచ్చారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఎన్నికకు కృషి చేసిన ఫలితంగా మువ్వా విజయ్‌బాబుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చైర్మన్ పదవి కట్టబెట్టారు. పదవీ స్వీకారం చేపట్టిన తరువాత తొలిసారిగా సొంత నియోజకవర్గానికి వచ్చిన విజయ్‌బాబును క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మువ్వాను సన్మానించిన వారిలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, మండపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, చల్లగుండ్ల నర్సింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, ఇమ్మడి ప్రసాద్, ఎండి కమల్ పాషా, తదితరులున్నారు.

## ఏఐటియుసి నాయకుడికి రూ. 5వేలు ఆర్థిక సాయం

సత్తుపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త:



గత నెల 27వ తేదీన , కిష్టారం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఏఐటియుసి నాయకుడు ఎస్‌కె. రహీం తుల్లాకు మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సోమవారం రూ. 5వేలు నగదు, ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమాన్ని ముగించుకొని సత్తుపల్లి వైపుగా ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, షేక్ రహీంతుల్లాలు ద్విచక్రవాహనంపై వస్తుండగా, వాహనం స్కిడ్ అయి కింద పడటంతో రహీంతుల్లా కాలు రెండు చోట్ల దెబ్బలు తగలడం జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు యూనియన్ 5వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, ఏఐటియుసి మండల కార్యదర్శి తెల్లవరపు రామారావు,మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మహాదేవ లక్ష్మీ, షేక్. రహీమ్, మునీషా, జక్కంపూడి వెంకటలక్ష్మీ, జయమ్మ, శివకుమార్,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## స్వచ్ఛదనం - పచ్చదనం ప్రారంభం



కల్లూరు, ఆగస్టు 05, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం కల్లూరు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఈఓ ఎన్. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషలాఫీసర్ సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రతి గృహాన్ని సందర్శించి పరిసరాల శుభ్రత, మురుకు నీటిని తొలగించం, డ్రైనేజీల శుభ్రం చేయడం, పాడుపడిన గృహాలను తొలగించడం తదితర కార్యక్రమాలు తక్షణం అమలుచేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించి, పంచాయితీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండూరి కిరణ్, లక్ష్మణరావు, జట్పీ కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## అడవిమల్లేలలో స్వచ్ఛదనం - పచ్చదనం ర్యాలీ



పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో సోమవారం నుండి ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల పరిధిలోని అడవిమల్లేలలో గ్రామ సభ నిర్వహించారు. కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామంగా, పచ్చదన గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. 9వ తేదీన గ్రామంలో మొక్కల నాటే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజీ గ్రామ పంచాయితీ పాలకవర్గం, గ్రామ ప్రజలతో, స్వయం సహాయక సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మండదపు అశోక్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు తేళ్ళ ఆనందరావు, షేక్ పర్వీన్, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాణి, మాధవి, ఆశా వర్కర్ యశోద, గ్రామ పెద్దలు కొల్లి ప్రసాద్, చావా శేషగిరిరావు, ఫారెస్ట్ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రజావాణి

పెనుబల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త



తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం తహశీల్దార్ గంటా ప్రతాప్ అధ్యక్షతన ప్రజా వాణి ఫిర్యాదులను స్వీకరించారు. మండల పరిధిలోని గల ప్రజల నుండి 32 దరఖాస్తులు స్వీకరించారు. వీటిలో 11 దరఖాస్తులు రెవెన్యూ శాఖ చెందగా, 13 దరఖాస్తులు మండల పరిషత్ శాఖకు చెందినవిగా, 6 ఫిర్యాదులు వ్యవసాయశాఖకు చెందినవిగా మరో దరఖాస్తు పశు సంవర్ధక శాఖకు చెందిందిగా తహశీల్దార్ గంటా ప్రతాప్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి, ఎలక్ట్రిసిటీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ఇంచార్జ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్ వెల్లడించారు. తహసీల్దార్ కార్యాలయం నందు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్ మాట్లాడుతూ ఇక ప్రతి సోమవారం ఉదయం గంటలు 10-30 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం మండల తహసీల్దార్ కార్యాలయం నందు జరుగుతుందని ఆయన చెప్పారు. తొలిసారి నేలకొండపల్లిలోని మండల తహసీల్దార్ కార్యాలయం నందు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 15 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 12 దరఖాస్తులు



రెవెన్యూశాఖకు చెందినవి కాగా, 3దరఖాస్తులు మండల ప్రజాపరిషత్ పరిధిలోని పంచాయతీరాజ్‌శాఖకు చెందినవని ఆయన చెప్పారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్, హౌజింగ్ ఈఇ బి.శ్రీనివాసరావు, నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో శివ, ఆర్ఐ-1 రవికుమార్, మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఎంఇవో చలపతిరావు, నేలకొండపల్లి, రాజేశ్వరపురం విద్యుత్ ఏఇలు కే.రామారావు, నారాయణరావు, మండల సెర్ప్ ఏపిఎం బి.అశోకరాణి, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునిత, వివిధ ప్రభుత్వశాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. గత నాలుగేళ్ళుగా పెన్షన్ ఇప్పించాలని మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని నేలకొండపల్లి గ్రామంకు చెందిన బొడ్డు వెంకమ్మ (70) సోమవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద స్థానిక విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేసారు. తన భర్త బొడ్డు వెంకటేశ్వర్లు చనిపోయాదని ఆమె చెప్పారు. వితంతువు, వృద్ధురాలైన తనకు పెన్షన్ ఇప్పించాలని ఆమె ప్రజావాణి కార్యక్రమంలో అధికారులను వేడుకున్నట్లు ఆమె చెప్పారు. ఇప్పటికైనా తనకు పెన్షన్ మంజూర్ చేయాలని ఆమె కోరారు.

# ప్రజాప్రతినిధులకు ఘనంగా వీడ్కోలు సన్మానం

**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** పదవీకాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులు, బదిలీ అయి వెళ్తున్న పలువురు ఉద్యోగులకు సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో శివ పూలమాలలు వేసి శాలువాలు కప్పి మెమెంటోలను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్, స్థానిక మండల జెడ్పీటిసి మెంబర్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, వివిధ గ్రామాలకు చెందిన 18 మంది ఎంపిటిసి మెంబర్‌లకు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, బదిలీ అయి వెళ్తున్న మండల పరిషత్ సూపరిండెంట్



బండి భాస్కరరావు, టైపిస్టు హుస్సైన్, మండల పరిషత్ సిబ్బంది నందిగామ ఆనంద్, లింగయ్యలకు ఘనంగా సన్మానించారు. జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, పలువురు ఎంపిటిసి మెంబర్‌లు తాము గెల్చిన తర్వాత తమ అనుభవాలను, ఆవేదనను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల స్పెషలాఫీసర్, హౌజింగ్ ఈఇ బి.శ్రీనివాసరావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్, ఆర్ఐ-1 రవికుమార్, మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఎంఇవో చలపతిరావు, నేలకొండపల్లి, రాజేశ్వరపురం విద్యుత్ ఏఇలు కే.రామారావు, నారాయణరావు, మండల సెర్ప్ ఏపిఎం బి.అశోకరాణి, మండల ఇజిఎస్ ఏపివో ఆర్.సునిత, వివిధ గ్రామాల ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మీ, రేగూరి వాసవి, కనమర్లపూడి పుష్పలత, బట్టపోతుల నాగమణి, బాబూరావు, జటంగి చంద్రమ్మ, పతానపు నాగయ్య, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పీటిసి మెంబర్‌లు, వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా స్వచ్ఛదనం-పచ్చదనం ర్యాలీలు

**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు దాదాపు ఐదు రోజుల పాటు చేపట్టనున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ తొలిరోజైన సోమవారం నేలకొండపల్లి, అప్పలనర్సింహపురం, బోదులబండ తదితర గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోను అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్‌లు విజయవంతంగా ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాలలోని ముఖ్యమైన కేంద్రాలలో పరిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. అలాగే, అప్పనర్సింహపురం గ్రామం నందు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,





జెడ్పీఎస్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కే.వెంకటయ్య, ఎంపిపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేఎన్‌విఎల్ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశావర్కర్‌లు గ్రామం నందు స్వచ్ఛదనం, పచ్చదనం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి చెట్లు, మొక్కలను, చెత్తాచెదారంను తొలగించి శుభ్రం చేసారు. ఈ కార్యక్రమాలలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఎంపివో శివ, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, నేలకొండపల్లి-1 ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, కొర్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, నేలకొండపల్లి-2,3 ఎంపిటిసి మెంబర్‌లు దోసపాటి కల్పన, శీలం వెంకటలక్ష్మీ, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామదీపికలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనాసాగరం రేషన్ డీలర్ పై ఫిర్యాదు

**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** రేషన్ బియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడుతున్న అనాసాగరం గ్రామ ప్రభుత్వ రేషన్‌షాపు డీలర్ పై తగిన చర్యలు చేపట్టాలని అదే గ్రామంకు చెందిన తుమ్మలపల్లి వెంకటనారాయణ, బి.నాగేశ్వరరావు, ఎస్‌కే.మాదార్‌సాహెబ్, జే.వెంకటేశ్వర్లు, కే.నరసయ్య సోమవారం నేలకొండపల్లి మండల ఇంచార్జ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్‌కు ఫిర్యాదు చేసారు. పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యంను పంపిణీ చేయకుండా ఇతర ప్రాంతాల వారికి అమ్ముతున్నాడని వారు పేర్కొనారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**ముదిగొండ ఆగస్టు 05, ప్రభాతవార్త :** తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యాక్రమాన్ని నిర్వహించారు. మండల స్థాయి అధికారులు అందుబాటులో ఉంటూ వచ్చిన దరఖాస్తులను పరిష్కారం దిశగా ప్రతి శుక్రవారం పరిష్కరింప బడతాయని తాహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మండల



ప్రజలు సమస్యలపైవిన్నవించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సిసిరోడ్లకు ఏఎంసి మాజీ చైర్మన్ శంకుస్థాపన



**నేలకొండపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ముజ్జుగూడెం గ్రామం నందు సోమవారం సిసిరోడ్ల నిర్మాణ పనులకు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్ శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, షేక్.యాకూబ్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి రైతుకు రుణమాఫీ అందాలి

**కామేపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు పులిగండ్ల మాధవరావు,



జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్లు మేకల మల్లిబాబు యాదవ్, జనగం కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు శేఖర్ తదితరులు కలిసి పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలని ఆదివారం వినతిపత్రం అందజేశారు.ఏజన్సీ ప్రాంతంలో ధరణి పోర్టల్ రాకమునుపు అడంగల్ పహణీ మాన్యువల్ పహణీల ఆధారంగా వివిధ బ్యాంకులు పంట రుణాలు ఇచ్చారని ఆ రుణాలను రైతులు రెన్యువల్ చేసుకుంటూ వస్తూ ఉన్నారని తెలిపారు.ఎన్నికల వాగ్దానాలలో రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందన్నారు.

గెలిచిన మూన్నాళ్ళకే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగు లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం రైతు శ్రేయస్సే పరమావధిగా భావించి ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీకి పూనుకున్నదని, మొదటి విడత, 2వ విడత రూ.లక్ష 50వేలు వరకు రుణాలు మాఫీ చేసిందన్నారు.ప్రభుత్వం పట్టాదారు పాసుబుక్ ఉన్నటువంటి వారికే వర్తించేటటువంటి విధంగా సర్క్యూలర్ జారీ చేసిందని దాని వలన ఏజెన్సీ మండలాలు,జిలాలలోని రైతులకు కొంత అన్యాయం జరుగుతుందన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాలంలో ఒకేసారి రూ.2లక్షలు రుణమాఫీ రుణం తీసుకున్నటువంటి ప్రతి ఒక్కరికి వర్తించే విధంగా మాఫీ చేశారని గత ప్రభుత్వం కూడా ఏలాంటి కండిషన్ లేకుండానే రుణమాఫీ చేయడం వలన రైతులందరికి మాఫీ వర్తించిందన్నారు.రైతు పక్షపాతి అయిన ప్రభుత్వం పాసుబుక్ ఆధారంగా కాకుండా బ్యాంకులో పంట రుణాలు తీసుకున్నటువంటి అందరికి రుణమాఫీ వర్తించే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.అనంతరం మంత్రి స్పందిస్తూ ఇది జన్యున్ విషయం అని స్టేట్ లెవల్‌లో ఉందన్నారు.ఈ విషయాన్ని ప్రభుత్వం చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.వెంటనే స్పందించి హామీ ఇచ్చిన మంత్రికి ఏజెన్సీలోని రైతులందరి తరుపున కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

# సమస్యల సుడిగుండంలో జర్నలిస్టులు



వి.వెంకటాయపాలెం వద్ద జర్నలిస్టులకు కేటాయించిన ఎన్ఎస్పీ మిగులు భూమి ఇదే

## ఇండ్ల స్థలాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపు

## అమాత్యులు ఆలకించేనా...!

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

**నేతల్లో సమన్వయ లోపం... కనిపించని పారదర్శకత... జర్నలిస్టులకు ఎప్పటికప్పుడు సరైన రీతిలో సమాచారం ఇవ్వకపోవడం... అన్ని కలిసి జిల్లాలోని జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు దశాబ్దాలుగా వివిధ పత్రికలు, టీవి ఛానెళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టుల అనేక ఆందోళనల ఫలితంగా ఎట్టకేలకు గత ప్రభుత్వం మే 26,2023 జివో నెంబర్ 147 ప్రకారం 23 ఎకరాల 2గుంటల భూమిని ఖమ్మంలో కేటాయిస్తూ జీవో జారీ చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 17 ఎకరాల భూమిని కేటాయిస్తూ క్యాబినేట్ ఆమోదంతో మరో జీవో జారి చేశారు.**

ఉమ్మడి జిల్లాలో ఉన్న జర్నలిస్టులు అందరికి తమ ప్రభుత్వమే దశల వారీగా ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని ఆనాడు ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసింది. ఒక పథకం ప్రకారం గందరగోళంతో కూడిన జీవోలు జారీ చేసి, ఆ జీవోలు కూడా అమలు కాకుండా అనేక చిక్కుముళ్లు సృష్టించారు.

ఖమ్మంలో ఆనాడు ఉన్న అజేయుడునే అనే అమాత్యుడు తాను శాశ్వత పీఠాధిపతిననే అహంకారంతో వ్యవహరించి 2024లో సైతం తమదే అధికారమని వీర్రవీగుతూ జీవోను ఇప్పించి దాన్ని అమలు కాకుండా జర్నలిస్టులను కాళ్లరిగేలా తన వెంట తిప్పుకున్నారు.



147 జీవో పత్రం(ఫైల్ పోటో)

కొంతమంది మందిమగదులను అనుచరగణంగా ఏర్పాటు చేసుకుని కేసీఆర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేశారు. ఆనాడే కొందరు సీనియర్ పాత్రికేయులు రాజకీయ నేతల పేర్లకు అతీతంగా సొసైటీని ఏర్పాటు చేయాలని చేసిన సూచనలను శాశ్వత మంత్రిననే అజేయుడు అతని అనుచరగణం అంగీకరించలేదు. అయినప్పటికీ కేసీఆర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసి పంతం నెగ్గించుకున్నారే కాని అడుగు కూడా ముందుకు పడలేదు. అటు తర్వాత 2024లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అమాత్యులు తక్షణమే హౌసింగ్ సొసైటీ పేరు మార్పు చేయాలని సూచించడంతో దీంతో ఆయన అనుచరగణంకు గొంతులో వెలక్కాయ పడ్డట్లు అయ్యింది. తిరిగి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కష్టాలు మొదటికి వచ్చాయి అటు తర్వాత సొసైటీ పేరును స్థంబాద్రి జర్నలిస్టుల హౌజింగ్ సొసైటీగా పేరు మార్పు చేశారు. మొదటనే రాజకీయాలకతీతంగా జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీని ఏర్పాటు చేసి ఉంటే ఇంత జాప్యం జరిగి ఉండేదికాదు.

### - అడ్డగోలు భూ కేటాయింపులు -

నాగార్జునసాగర్ ప్రధాన ఎడుమ కాల్వ గోపాలపురం నుంచి వి.వెంకటాయపాలెం దాటే వరకు దాదాపు సుమారు 15కిలోమీటర్ల దూరం వరకు 60మీటర్ల లోతు నుంచి 110 అడుగుల లోతు డీప్ కట్‌లో కాల్వ ఉంటోంది. అందుకే ఇక్కడ 1972లో సాగర్ కాల్వ ప్రవేశ సమయంలో కాల్వ పనుల కోసం మిగులు భూములు కేటాయిం చారు. అక్కడ మిగిలి ఉన్న భూమినే జర్నలిస్టులకు ప్రభు త్వం కేటా యించింది. మొత్తం 23.2గుంటల భూ మి కేటా యించింది. అం దులో రెండున్నర ఎకరాల భూమి సాగర్ కాల్వకు అవతలి ఒడ్డున ఉన్నప్పటికి గుడ్డిగా భూ కేటాయింపులు చేశారు. కాల్వకు అటువైపు వెళ్లేందుకు మార్గమే లేదు. అది తెలిసి కూడా భూ కేటాయింపులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అలాగే కాల్వ కట్ట బ. [illegible] వి.వెంకటాయపాలెం సమీపంలో కొందరు నిబంధనలకు వ్యతిరేకంగా పర్మినెంట్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టారు. భూ కేటాయింపులు కంటే ముందే ప్రభుత్వ ల్యాండ్ సర్వేశాఖ ద్వారా సర్వే జరిపి, జర్నలిస్టులకు సరిపడా భూమిని కేటాయించి ఉంటే గందరగోళ పరిస్థితులు ఉండేవి కావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో పద్నాలుగున్నర ఎకరాల భూమి ఎకరం 11లక్షల మార్కెట్ వ్యాల్యూ ఉండగా మిగిలిన ఎనిమిదిన్నర ఎకరాల భూమి మార్కెట్ వ్యాల్యూ రూ.కోటి నుంచి 2కోట్ల వరకు ఉంది.ఇంత రేటును జర్నలిస్టులు భరించే స్థితిలో లేరు. ఈ ఎనిమిదిన్నర ఎకరాల భూమిని కూడా ఎకరా 11 లక్షలు ఉండేలా చూడాలని అమాత్యులకు జర్నలిస్టులు విజ్ఞప్తి చేయడం జరిగింది.

### తిరిగి సీసీఎల్ఏకు....

భూ కేటాయింపుల్లో మార్పులు జరగడంతో సీనియర్ పాత్రికేయులు అమాత్యులు, జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడం జరిగింది. దీంతో తిరిగి సిసిఎల్ఏ సవరణ కోసం కలెక్టర్ ఫైల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. తిరిగి అప్రూవల్ రావాల్సి ఉంది.



### స్థానిక సంస్థల ఎన్నికలలోపు జరిగేనా...?

రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తోంది. ఇందులో భాగంగానే అధికారులు సిబ్బందికి సైతం ఎన్నికల శిక్షణను ఇస్తోంది. స్థానిక సంస్థలైన జెడ్పిటిసి, ఎంపిటిసి, ఎంపిపి, గ్రామ సర్పంచ్‌ల ఎన్నికలు తంతూ పూర్తి కావడానికి కానీ సమయం పడుతోంది. ఈ లోగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వస్తే ఆ నోటిఫికేషన్ పూర్తయ్యే వరకు జర్నలిస్టులు వేచి చూడాల్సిందే. ఇప్పటికయినా పారదర్శకతతో వ్యవహరించి జర్నలిస్టులను సమన్వయ పరిచి ఎప్పటికప్పుడు సమస్యను వివరిస్తూ ముందుకెళ్లాలని జర్నలిస్టులు, సీనియర్ పాత్రికేయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# దరఖాస్తులన్నీ పరిశీలించి పరిష్కరిస్తాం

**-అర్హులైన అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తాం**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

వచ్చిన ధరఖాస్తులు, ఫిర్యాదులన్ని పరిశీలించి పరిష్కారిస్తామని, అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఐటిడిఏ పీవో బీ.రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో యూనిట్ అధికారుల సమక్షంలో వివిధ ఆదివాసీ, గిరిజనుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతామన్నారు. గిరిజన దర్బార్‌లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్‌లైన్ ద్వారా ప్రత్యేక రిజిష్టర్‌లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు



అందించడానికి చర్యలు చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఎస్డీసీ రవీంద్రనాథ్, ఎస్‌వో, ఏపీవో పవర్ మునీర్‌పాషా, డీటీఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, ఉద్యానవన అధికారి ఉదయ్, ఎడీ అగ్రికల్చర్ భాస్కర్, కొండరెడ్ల అధికారి నరేష్, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, జేడీఎం హరికృష్ణ, హెచ్ఈవో లింగానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం డిప్యూటీ డైరెక్టర్‌గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరణ

**ఖమ్మం, ఆగస్టు 5,ప్రభాతవార్త:**

ఖమ్మం ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా వెంటపల్లి సత్యనారాయణ ఉద్యోగ బాధ్యతలు సోమవారం స్వీకరించారు. ఖమ్మం జిల్లా ఖజానా కార్యాలయానికి పూర్తి అదనపు బాధ్యతలు ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ కెఎస్ఆర్‌సి మూర్తి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా బాధ్యులు నయం భాష డిపి గణేష్, వైరా ఏటివో ట్రెజరీ గెజిటెడ్ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, ఖమ్మం ఏటివో విజయ్‌కుమార్, మరిపెడ డివిజనల్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ టి.కృష్ణకుమారి, సిబ్బంది రామకృష్ణ, సాయిప్రవీణ్



అదే విధంగా మహబూబాబాద్ టిజివోఎస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకటనారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ట్రెజరీ నాన్ గెజిటెడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కంచి శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్, రవీంద్రబాబు, ఉమ్మడి వరంగల్ జిల్లా ట్రెజరీ నాన్ గెజిటెడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకన్న, వెంకటేష్, మహబూబాబాద్ ట్రెజరీ సిబ్బంది ఏటిఓజి శ్రీనివాస్, ఏటివో రామకృష్ణ, ఎస్టీవోస్ జయకృష్ణ, అరుణ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

















